THE ANDHRA PATRIKA - MADRAS.

6 పేజీలు వెల 1 అణా. హోలీ 0-1-2.

దక్షిణ ఆర్కాటుజిల్లాలో లిగ్నైట్ గనులకు ప్రారంభోత్సవం: పరిశ్రమల మంత్రి ప్రసంగం —2 వ పేజీ

ఆంధ్రపత్రిక

ఆంధ్ర రాష్ట్రంలో రాయలసీమ అభివృద్ధికి ప్రత్యేక కృషి: మంత్రి కృష్ణరావుగారి హామీ —2 వ పేజీ

318483

Regd. No. M. 1118 సంపుటం 39. సంచిక 331 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. శుక్రవారము 6-3-1953

మృత్యువుతో రష్యన్ అధినేత స్టాలిన్ హోరాహోరీ పెనుగులాట

యుద్ధవిస్తరణ లేకుండా కొరియాలో సైనిక విజయం

సాధ్యమేనని వాన్ ఫ్లీట్ అభిప్రాయం

వాషింగ్టన్, మార్చి 4: కొరియాలో ఐక్యరాజ్యసమితి సేనలు యుద్ధాన్ని విస్తరింప చేయవలసిన అవసరం లేకుండానే సైనిక విజయం సాధించగలవని జనరల్ జేమ్సు వాన్ ఫ్లీట్ అన్నారు. ఈయన ఇదివరలో అక్కడి అష్టమ సైన్యానికి అధిపతిగా వున్నారు.

ప్రతినిధుల సభ సాయుధశాఖల సంఘం ముందు సంజాయిషీ ఇస్తూ, కొరియాలో ప్రస్తుత పరిస్థితి సమితి సేనలు కోరి తెచ్చుకొన్నదేనని, ఇందుకు శత్రువు బాధ్యత ఏమీ లేదని, [illegible]

[illegible]

క్వీమాయ్ దీవికి అమెరికా సహాయం

[illegible] జాతీయ చైనా స్వాధీనంలో వుండి న క్వీమాయ్ దీవికి అమెరికా సైనిక సహాయం పంపుతోనున్నదని జా. చై. వార్తాసంస్థ ప్రకటించింది. ఈ విషయాన్ని జా. చై. అధికారులుగానీ, ఇక్కడి అమెరికన్ సైనికాధికారులుగానీ ధృవపరచడం లేదు. కాదనడం లేదు.

ఎగువ సభలకు స్వస్తి?

—ముఖ్యమంత్రులకు నెహ్రూ లేఖ

కలకత్తా, మార్చి 4: రాష్ట్రాలలో లెజిస్లేటివ్ కౌన్సిళ్లవల్ల (ఎగువసభలు) ఏమైనా ప్రయోజనం వున్నదా? అనే విషయాన్ని బాగా ఆలోచించి అభిప్రాయం తెలపాలని కోరుతూ ప్రధాని నెహ్రూ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఉత్తరం వ్రాసినట్లు తెలుస్తున్నది.

ఈ విషయాన్ని పశ్చిమ బెంగాలు కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ విచారించినట్లు తెలుస్తున్నది. బాగా ఆలోచించి నిర్ణయం చేయాలని ముఖ్యమంత్రి డా॥ బి. సి. రాయ్ సభ్యులకు సలహా యిచ్చారట.

పార్టీవారు తిరిగి సమావేశమై ఈ విషయాన్ని క్షుణ్ణంగా విచారించి నిర్ణయం చేస్తారట.

మాచ్ ఖండ్ ప్రాజెక్టు విద్యుచ్ఛక్తి సరఫరా

1955 నుంచి ప్రారంభంకాగలదని ఒరిస్సా శాసనసభలో మంత్రి ప్రకటన

కటక్, మార్చి 5: మాచ్ ఖండ్ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టునుండి, 1955 సంవత్సరారంభంనుంచి, విద్యుచ్ఛక్తి సరఫరా ప్రారంభమవుతుందని, ఈ ప్రాజెక్టునుండి ఉత్పన్నమయ్యే విద్యుచ్ఛక్తి మొత్తం 107250 కిలోవాట్లనుండి ఒరిస్సా వాటా 5175 కిలోవాట్లనిన్నీ, ఒరిస్సా ప్రభుత్వ వర్క్సుశాఖ డిప్యూటీ మంత్రి బైరాబ్ చంద్రమహాంతిగారు నేడు శాసనసభలో కాంగ్రెసు సభ్యుడు జయకృష్ణ మహాంతి అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

ప్రాజెక్టునిర్మాణం పూర్తి అయిన తరువాత ఒరిస్సావాటాక్రింద మొత్తం 30 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిలభించ గలదనికూడా ఈయన చెప్పారు.

విద్యుచ్ఛక్తి సరఫరానిమిత్తం మాచ్ ఖండ్ నుంచి రాయఘడకు, బరంపురానికి లైనులు వేయబడుతున్నవని తెలియజేశారు.

జయపూరు, నౌరంగపూరు, కోటపాడ్, బొరిగుమ్మ, గుణుపురం, రంభా, ఛత్రపూర్, హుమ్మా, సమ్మాలి అస్క, రస్సెల్కొండ, పర్లాకిమిడి మొదలైన పట్టణాలకుగూడా విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడుతుంది. రాయఘడలో ఫెర్రోమాంగనీస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయుటకు సంప్రదింపులు జరుగుతున్నవి. విద్యుచ్ఛక్తి వాడకంవల్ల ప్రయోజనాలను గురించి ప్రజలలో ప్రచారం చేయుటకు చర్యలుతీసుకొం[illegible]

[illegible] బడుతోందని, 750 కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పన్నంచేసే యంత్రాన్ని కటక్ నుంచి ఛత్రపురానికి బదిలీచేయడం విషయం ఆలోచింపబడుతుందని రాయఘడలో గూడా మాచ్ ఖండ్ విద్యుచ్ఛక్తి ఈలోగా, తాత్కాలికంగా విద్యుచ్ఛక్తిని సరఫరాచేయడానికి ఆలోచనలో ఉన్నదని మంత్రిగారు చెప్పారు. (స్వ. వి.)

'పాకిస్థాన్ పట్ల ఇండియా మెత్తదనం పనికిరాదు'

ప్రజాసభలో శ్యామప్రసాద్ ముఖర్జీ విమర్శ: 1953-54 బడ్జెట్ పై చర్చ ప్రారంభం

న్యూఢిల్లీ, మార్చి 4: పాకిస్థాన్ పట్ల భారతదేశం ఇప్పటి 'మెత్తదనం' వదిలిపెట్టి, కాఠిన్యం వహించకపోతే లాభం లేదని డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ ఇవ్వాళ ప్రజాసభలో అన్నారు.

ప్రజాసభలో నేడు 1953-54 సంవత్సరపు బడ్జెట్ పై చర్చ ప్రారంభమైంది. కమ్యూనిస్టు పార్టీ ఉపనాయకుడు [illegible]

[illegible]

అపస్మారస్థితి గత 24 గంటలలో మరీ ఎక్కువైనట్లు అధికార ప్రకటన

హృదయ స్పందనం, ఉచ్ఛ్వాస నిశ్వాసాలు పూర్తిగా వక్రించినవని వివరణ

మాస్కో, మార్చి 5: మూడు రోజులనాడు పక్షవాతపు దెబ్బకు గురి అయిన సోవియట్ నాయకుడు మార్షల్ స్టాలిన్ దేహస్థితి ఇంకా అత్యంత ప్రమాదకరంగానే ఉన్నట్లు అర్ధరాత్రి 2 గంటలకు అధికారరీత్యా కొత్తప్రకటన వెలువడింది. ఆయన ఇంకా తీవ్రమైన అపస్మారక స్థితిలోనే ఉన్నట్లు ఆ ప్రకటన తెలియజేస్తున్నది.

మార్షల్ స్టాలిన్ పరిస్థితి క్షణ క్షణం క్షీణించి అతి ప్రమాదకరంగా పరిణమిస్తున్నట్లు తాజా వార్తలు తెలుపుతున్నవి.

మాస్కోలోనూ, ఇతర రచోట్లా అన్నిమతాల ఆరాధనా స్థలాల్లోనూ స్టాలిన్ ఆరోగ్యంకోరకు నిన్నరాత్రి నుంచీ ప్రార్థనలు జరుగుతున్నవి. [illegible]

[illegible]

మెదడంతా దెబ్బతిన్నదట

హాంకాంగ్, మార్చి 5: మార్షల్ స్టాలిన్ పరిస్థితి మరింత క్షీణించి పోయినదని, ఇప్పుడు ఆయన మెదడు యావత్తూ దెబ్బతిన్నదనీ పెకింగ్ వార్తలు తెలుపుతున్నవి.

అధికారానికి పెనుగులాట

స్టాలిన్ స్థానాన్ని సంపాదించటానికి క్రెమ్లిన్ వర్గాల్లో పెనుగులాట జరుగుతుండవచ్చునని లండన్ రాజకీయవర్గాలు భావిస్తున్నారు. [illegible]

[illegible]

(3 వ పేజీ చూడుడు)

రక్తస్రావం నిలిచింది

[illegible]

సోవియట్ ప్రజలకు ప్రావ్దా హెచ్చరిక

[illegible] "సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రజల ఐక్యత" అనే పేరుతో ప్రావ్దా ఈ వ్యాసం వ్రాసింది.

"పార్టీకి తనసభ్యులుగానుండా ఉన్న ప్రజానీకంతో సంబంధం లేకపోతే, పార్టీ కార్మికులకు నాయకత్వం వహించి జయప్రదంగా నడిపించలేదని కామ్రేడ్ స్టాలిన్ అనేకసార్లు ఉద్ఘాటించి ఉన్నాడు. సోవియట్ సాంఘిక వ్యవస్థ కమ్యూనిస్టులనూ, పార్టీకిచెందని ప్రజానీకాన్నీ ఒకసమిష్టి వ్యవస్థలో ఏకంచేస్తున్నది. ప్రస్తుత విచార పరిస్థితుల్లో, గాఢవిశ్వాసంగల ప్రతి సోవియట్ పౌరుడూ ప్రభుత్వాజ్ఞలనూ సమాజాన్నీ పాటిస్తు, పార్టీలో విశ్వాసం కలిగివుంటాడు. సోవియట్ ప్రజలంతా అపారమయిన ఐక్యతనూ, కష్టసహిష్ణుతనూ, అప్రమత్తతనూ ప్రదర్శించాలి" అని అపత్రిక హెచ్చరించింది.

రు 10 లకోసం ప్రసిద్ధ కర్నాటక రచయిత పాట్లు

మీరజ్, మార్చి 4: అనేక రచనలతో కన్నడ సారస్వతానికి ఎంతో సేవచేసిన ప్రముఖ రచయిత శ్రీ అన్నారావ్ మీరజ్ పది రూపాయల ఇంక్రిమెంటు వస్తుందనే ఆశతో ఈనెలలో స్కూల్ ఫైనల్ పరీక్షకు కూర్చునేందుకు ప్రయత్నిస్తున్నాడు. [illegible]

అనేక కథలు, నవలలు సాహిత్యవిమర్శలు ఆయనవ్రాసివున్నాడు. జైనమతాన్ని గురించి ఆయన ఇటీవల వ్రాసిన 'జైనధర్మ' అనే గ్రంథానికి కర్నాటక విశ్వవిద్యాలయంవారు 250 రూపాయల బహుమతి ఇచ్చివున్నారు.

విజయవాడ రైల్వే స్టేషన్ దోపిడిలో రూ. 17 లక్షల నష్టం

డిసెంబరు 14-వ తేదీ సంఘటనలపై ప్రజాసభలో రైల్వేశాఖ ఉపమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 4: గత డిసెంబరు 14 న మూకలు విజయవాడ రైల్వే స్టేషన్ను దోచినప్పుడు 17 లక్షల రు. నష్టంకలిగినట్లు అంచనా వేశారు. పోలీసులు పట్టుకున్న ఆస్తి విలువ 2 లక్షల రు. లని అంచనా వేస్తున్నారు' అని రైల్వేశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ అలగేశన్ నేడు ప్రజాసభలో ప్రకటించారు. [illegible]

[illegible] దని వివిధ రాష్ట్రీయ ప్రభుత్వాలకు, రేవు అధికారులకు, విమానశ్రేయాల ఆరోగ్య సంస్థలకు హెచ్చరిక చేశాము. అవసరమైనప్పుడు తగు చర్యలు తీసుకోవాల్సిందని కోరాము' అని ఆరోగ్యశాఖమంత్రిణి ప్రజాసభలో ప్రకటించింది.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఆమె ఇలా అన్నది. ప్రపంచ ఆరోగ్యసంస్థ నుండి వచ్చిన నివేదికలవల్ల ఇన్ఫ్లూయెంజా అంటువ్యాధి ఉత్తర ఆఫ్రికాలో లేదని, టర్కీ పశ్చిమ పట్టణాల్లో వ్యాపించి వున్నదని, తూర్పుఖండానికి విస్తరించటం లేదని తెలుస్తున్నది.'

[illegible]

పెప్సూలో అధ్యక్షుని పాలన: రాష్ట్రశాసనసభ రద్దు

స్టేట్సు కౌన్సిలుకు రాష్ట్రపతి ఉత్తర్వు సమర్పణ

న్యూఢిల్లీ, మార్చి 5: పెప్సూ అసెంబ్లీని రద్దుచేసి, రాష్ట్ర పరిపాలనను స్వీకరిస్తూ అధ్యక్షుడు జారీచేసిన ప్రకటన ప్రతిని న్యాయశాఖ మంత్రి శ్రీ సి. సి. బిశ్వాస్ నేడు కౌన్సిల్ ఆఫ్ స్టేట్సు సభవారికి అందజేశారు.

అధ్యక్షుని ఆదేశం

న్యూఢిల్లీ మార్చి 5: పెప్సూ శాసనసభను రద్దుచేసి, రాష్ట్ర కార్యనిర్వాహణ భారమును 'తాను స్వయంగా స్వీకరించే ప్రొక్లమేషన్ను అధ్యక్షుడు నేడు జారీచేశారు.

[illegible]

పెప్సులో అధ్యక్ష పాలనకు నిరసనగా హర్తాళ్

పాటియాలా, మార్చి 5: పెప్సులో రాజ్యాంగపాలనను రద్దుచేసి అధ్యక్షపాలనను నెలకొల్పటం జరగబోతుం[illegible]

[illegible]

[శాసన సభ్యుల—2 వ పేజీలో]

హంపగ్రామంలో బందిపోటు

సత్తెకొండ, మార్చి 3: ఈ సమీపంలోని హంపగ్రామంలో 5 రోజుల క్రితం అర్ధరాత్రి వేళ, [illegible] దొంగలు కొందరు [illegible] 5 జేల రూ. లు విలువగల 700 [illegible]

దేశంలో ఇన్ఫ్లూయింజా వ్యాపించే అవకాశం

[illegible]

పంటపూర్తిగాపోయిన పెద్ద రైతులకు రెమిషన్ లుండవు

బీద రైతులు మాత్రమే ఇందుకు అర్హులని ప్రభుత్వ ఉత్తర్వులు

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, మార్చి 4: ఏకారణం చేతనైనా పంటలు పూర్తిగా నష్టమైపోయినపుడు రైతులకు, ఆ రైతు ఎంత భూమి సాగు చేస్తున్నాడు, ఎంత పన్ను కడుతున్నాడు అనే విషయంతో నిమిత్తం లేకుండా, శిస్తు రెమిషన్ ఇచ్చే విధానం అనేక సంవత్సరాలనుండీ అనగా బ్రిటిషు పరిపాలన నాటినుండీ ఆదర[illegible]

"ప్రస్తుతంబోర్డు స్టాండింగ్ ఆర్డర్లు 13, 14 ల ప్రకారం భూమిశిస్తు రెమిషన్ యిచ్చేవిషయంలో రైతులలో ధనికులకూ, బీదలకూ ఏలాంటి విభేదం చూపబడ్డం లేదు. ఇందువల్ల ధనవంతులైన పట్టాదార్లు రెమిషన్ ద్వారా పెద్ద మొత్తాలను కూడబెట్టుకోగల్గుతున్నారు. బీదరైతులకు కొద్దిలాభం మాత్రమే కల్గుతోంది.

పంటలు పోయిన సంవత్సరాల్లో వచ్చే నష్టాన్ని పంటలు పండిన సంవత్సరాల్లో కూడదీసుకునే అవకాశం వున్న స్థితిమంతులైన రైతులకు కూడా రెమిషన్ ఇవ్వడంలో ఏమీ న్యాయం లేదని ప్రభుత్వం అభిప్రాయపడుతోంది. కనుక పైన జల్పిన బోర్డు స్టాండింగ్ ఆర్డర్లు 13, 14 ల క్రింద ఈ క్రిందితరగతులకు చెందిన పట్టాదార్లకు రెమిషన్ సదుపాయం యివ్వవలసినవసరం లేదని ఉత్తర్వులిస్తున్నారు.

1. ఏ తాలూకాలోనైనా, రు 101/లు అంతకు పైబడే భూమి శిస్తు చెల్లించే పట్టాదార్లు.

2. ఇనాంటాక్సు చెల్లించే పట్టాదార్లు.

భూమి శిస్తు నిర్ణయించడంలో, భూమిశిస్తు నీటి తీరువా కలిపి లెక్కకట్టాలనీ, సింగిల్ పట్టామీద, జాయింటుపట్టామీదా ఉన్న భూములను లెక్కలోకి తీసుకోవాలనీ చెప్పబడింది. ఈ తరగతుల క్రిందకు వచ్చే పట్టాదార్ల జాబితా ప్రతి తాలూకాలోను తయారుచేసి, శాశ్వత రికార్డు క్రింద ఉంచబడాలనీ, కూడా ఉత్తర్వు లివ్వబడ్డాయి. (స్వ. వి.)

ప్రజలచేతుల్లో లాహోర్ పోలీస్ ఉద్యోగి హత్య

లాహోరు, మార్చి 4: జఫ్రుల్లాఖాన్ పట్ల, ఆయన జాతిపట్లా జరుగుతున్న వ్యతిరేకాందోళన సందర్భంలో నేడిక్కడ ఒకపోలీసు సూపరింటెండెంట్ను చంపివేయడమూ, మరిద్దరు కానిస్టేబుళ్ళు గాయపడడమూ జరిగింది.

[illegible]

[illegible] కూర్చేశారు. శాంతి భద్రతల పరిరక్షణకు తమ ప్రభుత్వం ఎంతమాత్రం వెనుదీయదని హెచ్చరించారు.

కరాచీలో ఈ ఆందోళన సందర్భంలో నేడు మరి 15 అరెస్టులుజరిగాయి. దీనితో ఇప్పటికి మొత్తం 1000 మంది అరెస్టు అయ్యారు. పయాలొక్కటలో ఇవ్వాళ మళ్ళీ పోలీసులు కాల్పులు జరిపినందువల్ల 4 గురు చనిపోయారు. చాలామంది గాయపడడం జరిగింది. పట్టణాన్ని మిలిటరీ అధీనం చేశారు. [illegible]

గంటల పంచాంగం

నందన సం॥ ఫాల్గుణ బ॥ పంచమి
1953 సం॥ మార్చి 6 శుక్రవారం
తి॥ పంచమి ప 10-57 స్వా ఉ 6-46
వర్జ్యం ప 12-48 ల 2-25 కు.
బ॥ షష్ఠి మార్చి 7 శనివారం
తి॥ షష్ఠి ప11-51 విశా ప 8-12 వర్జ్యం
ఉ 12-28 ల 2-8 కు.

ఆంధ్రపత్రిక

నందన సం॥ ఫాల్గుణ బ॥ పంచమి
శుక్రవారం

వాషింగ్టన్ సంప్రతింపులు

మన ఆర్థికస్థితి చాలా సంతృప్తికరంగా వుందని ఖజానా మంత్రి శ్రీ దేశముఖ్ చెప్పి వదిలేయలు కాలేదు. ఆదాయం లేకపోయినా అభివృద్ధి పథకాలపై వచ్చే మూడు సంవత్సరాల్లో రెండువందలకోట్ల రూపాయిలు అదనంగా ఖర్చు చేయవచ్చునని ప్లానింగ్ కమిషన్ అందనా వేసింది. అప్రకారం ఈ సంవత్సరంనుంచే ఖర్చు ...

... గానే వున్నట్లు కన్పిస్తుంది. ఈ తగ్గింపును కూడా ప్రపంచ ద్రవ్యనిధి అనుమతించవలసి వుంది. ప్రపంచ ద్రవ్యనిధి అనుమతించినప్పటికీ అమెరికా కొంతవరకైనా సహాయ పడితే గాని బ్రిటన్ ఎగుమతి వ్యాపారం పెరిగి డాలర్ పెయిమ్ సూచించిన ముప్ఫయి నలభై కోట్ల పౌనుల దిగులు తేలదు.

దిగుమతిసుంకాలను తగ్గించడానికికూడా ఇప్పటి అమెరికా ప్రభుత్వం సుముఖంగా లేదు. అమెరికా ఇతర దేశాలకు ఇంతవరకూ చేస్తున్న ఆర్థిక సహాయాన్ని కూడా చాలా వరకు తగ్గించి వేయవచ్చు. బ్రిటను, ఇతర కామన్వెల్తు రాజ్యాలు కోరుతున్నట్లు స్టెర్లింగ్ ప్రాంతంలో అమెరికా తన 'పెట్టుబడ్ల'ను ఎక్కువచేసే అవకాశము అంతగా లేదు. ప్రస్తుతం వాషింగ్టన్‌లో జరుగుతున్న సంప్రతింపుల పర్యవసానంగా బ్రిటన్, బ్రిటిష్ పౌనుతో తమ ద్రవ్యాన్ని ముడిపెట్టుకొని వున్న ఇతర దేశాలు, తమ ఆర్థిక విధానాలను, పెట్టుబడి ఖర్చులను పునర్విమర్శించుకోవలసి వస్తుంది. కొలంబో పథకం క్రింద కామన్వెల్తు రాజ్యాలకు లభిస్తున్న సహాయం కూడా కొంతవరకు తగ్గవచ్చును.

క్రిందటిదఫా బ్రిటన్ పౌను మారకపు విలువను అకస్మాత్తుగ తగ్గించినప్పుడు ...

"ఆంధ్రరాష్ట్రంలో రాయలసీమ అభివృద్ధికి కృషి జరుగుతుంది"

అనంతపురంలో విద్యామంత్రి కృష్ణారావుహామీ

అనంతపురం, మార్చి 4 "నిర్మాణము కానున్న ఆంధ్ర రాష్ట్రములో రాయలసీమ అవసరములకు ప్రాధాన్యత నివ్వబడుతుంది. ఇందులో అపోహ అనవసరం. అప్పుడు రాయలసీమ కళాశాలలను కూడ ఆంధ్రవిశ్వవిద్యాలయంలో అనుబంధించడానికి ఎవ్వరికీ ఆక్షేపణ వుండదు. కనుక, ఈ కళాశాలలో ఆనర్సు, ఎమ్. కాం, వంటి కోర్సులే గాక సాంకేతిక శాస్త్రశాఖలలో గూడ ఉన్నత తరగతులు ప్రారంభించి విద్యాకేంద్రముగా పెంపొందించడం సులభసాధ్యం," అని విద్యామంత్రి ఎం వి కృష్ణారావుగారు అన్నారు.

"ఆంధ్రదేశములో రెండుమూడు విశ్వవిద్యాలయము లుద్భవమగు సావకాశమున్నది. కాబట్టి రాయలసీమ కొరకు ప్రత్యేక విశ్వవిద్యాలయాన్ని స్థాపించడానికి ప్రయత్నించవచ్చును. ...

దక్షిణార్కాడుజిల్లాలో 'లిగ్నైట్' ఖనిజం త్రవ్వకానికి ప్రారంభోత్సవం

దక్షిణ భారత పరిశ్రమల అభివృద్ధిలో నూతనాధ్యాయం

[ఆంధ్రపత్రిక ప్రత్యేక విలేఖరి]

నెవెలీ (ద॥ ఆర్కాటు) మార్చి 5: చెన్నరాష్ట్ర పరిశ్రమాభివృద్ధికి అత్యధికముగ తోడ్పడే లిగ్నైటు ఖనిజోత్పత్తి ప్రాజెక్టుకు మదరాసు ప్రభుత్వ పరిశ్రమల మంత్రి డాక్టరు యు. కృష్ణారావుగారు ఇవ్వాళ ప్రారంభోత్సవం జరిపారు.

దక్షిణ ఆర్కాటుజిల్లా నెవెలీవద్ద నేడు త్రవ్వడం ప్రారంభించిన ఈ లిగ్నైటు చరిత్ర చాలపాతది. ఆర్థీజియన్ బావిని త్రవ్వుతుండగ 1937 లో మొదట ఈ అమూల్యమైన ఖనిజం బయటపడింది.

యుద్ధకాలంలో బొగ్గు అవసరం ఏర్పడినందున 1943 లో ఈ సహజసంపద వినియోగము గురించి పరిశీలించవలసిందిగ జియోలాజికల్ సర్వే వారిని ప్రభుత్వం కోరింది. 1947 వరకు వారు 33 బోరింగులు దింపి, 23 చదరపు మైళ్ళలో లిగ్నైటు వుందని నిర్ధయించారు. 1947 లో మదరాసు ...

... ములు కృషిచేయవలసివుంది. ఈ రాష్ట్రంలో కుటీర పరిశ్రమలలో పనిచేసేవారితో కూడ కలుపుకొని ఏ ఇతరరాష్ట్రములోకన్న ఎక్కువగ 20 లక్షలమంది పారిశ్రామిక కార్మికులున్నారు. దేశంలో వుత్పత్తి అయ్యే 2,935,650 వేళ్లనూలులో మనం 470,007 ల చేళ్లినూలును ...

పత్రికా రచయితల ట్రేడ్‌యూనియన్ హక్కులు

పార్లమెంటులో కార్మికమంత్రి గిరిగారి హామి

న్యూఢిల్లీ, మార్చి 4: నాతిన పారిశ్రామిక సంబంధాలబిల్లు రచన పనియందు పత్రికారచయితల (వర్కింగ్ జర్నలిస్టుల) అవసరాలను తీర్చేటట్లుగా విచారించడమువుతుందని ప్రజాసభలో కార్మికశాఖమంత్రి శ్రీ వి. వి. గిరిగారు ప్రకటించారు. వర్కింగ్ జర్నలిస్టుల ట్రేడ్‌యూనియను హక్కుల ...

టారిఫ్ చట్టసవరణ బిల్లుకు ఆమోదం

మంత్రి రాక

సాయిబాబా నేషనల్ హైస్కూలు వార్షికోత్సవం

హరిజనులకు గ్రాంట్లు పెంచాలి

పురపాలకసంఘంవారి విజ్ఞప్తి

పెప్సూలో రాష్ట్రపతి పాలనకు నిర్ణయం

అసెంబ్లీని రద్దుచేస్తూ అధ్యక్షుని ప్రకటన

'రాష్ట్రపతి పాలనను సర్వదా నిరోధిస్తాము'

రంగూన్‌లో అగ్నిప్రమాదం

సంపాదకునకు లేఖలు

హిందీ ప్రచారక విద్యాలయాలు

అర్యా, ద. భా. హిం. ప్రచార సభవారు మద్రాసు, విజయవాడ, ... హిందీ ప్ర. ఇవ్వాళ విద్యాలయాలు నడుపుతున్నారు. ... విశాఖ ... జిల్లాలలో ... ప్రచారక విద్యాలయములను కూడ ఏర్పాటు చేయవలసిందని సభవారిని కోరుతున్నాను.

చెరుకూరి వెంకటసుబ్రహ్మణ్యశాస్త్రి, ముంగండ

చౌకడిపోలు స్థాపించాలి

ఆర్యా, ప్రభుత్వం కంట్రోలు ఎత్తివేయగనే ... ధరలు విపరీతముగ పెరిగిపోయినవి. ... ధాన్యం బస్తా 1 కి రు 27 వరకు అమ్ముతున్నది. ప్రభుత్వంవారు లెవీ సేకరం ... ధాన్యం ... హెచ్చు ధరలకు వర్తకులకు అమ్ముతున్నారు. ప్రభుత్వం ...

హరిజనులకు ఉద్యోగాలు

గ్రాంటు పాఠశాల ఉపాధ్యాయులు

"మదకశిరా తాలూకాను మైసూరులో కలపరాదు"

హైదరాబాద్ కార్పొరేషన్ ప్రత్యేక సంఘాలు

ప్రభుత్వపు ఉత్తర్వు ఉపసంహరణ

హైదరాబాదు, మార్చి 3: హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషను లోని ప్రత్యేక సంఘాలు పని చేయడాన్ని ఆపివేస్తూ లోగడ వేసియుండిన ఉత్తరువును హైదరాబాదు ప్రభుత్వ స్థానిక పరిపాలక శాఖ నారు "నిరుపయోగం" చేసివేశారు. ప్రత్యేక సంఘాల ఆపివేత ఉత్తర్వుకు నిరసన తెలుపుతూ కార్పొరేషనువారు తీర్మానం చేయడమూ, మళ్లీ సభలు జరుప రాదని నిశ్చయించడమూ పాఠకులకు తెలిసిందే. ప్రత్యేక సంఘాలు పని చేయడానికి ప్రభుత్వంవారు నియమ నిబంధనలు అప్పుడే ఏర్పాటు చేశారనీ, త్వరలోనే అవి పని కొనసాగించగలవనిన్నీ, కార్పొరేషను కూడా తిరిగి యథాప్రకారం సభలు జరుపగలదనిన్నీ ఆశిస్తున్నామనీ మున్సిపల్ కమిషనరు యజ్. దుర్గయ్యగారు చెప్పారు. స్వ. వి.

హైదరాబాదులో ఆహార పరిస్థితి

మొత్తంమీద సంతృప్తి కరంగానే వుంది

హైదరాబాదు, మార్చి 4: సంస్థానంలో ఆహారపరిస్థితి మొత్తం మీద బహు సంతృప్తికరంగానే ఉన్నట్లు యివాళ ఇక్కడ అధికారరీత్యా చెప్పబడింది.

ప్రతి జిల్లాలోనూ ఒక గ్రామం నుంచి యింకొక గ్రామానికి బియ్యమూ వడ్లు రవాణాకు ఉంటూవచ్చిన నిర్బంధాలన్నీ యిప్పుడు పూర్తిగా తొలగింపబడినట్లు కూడ ప్రకటింపబడింది.

వి. జి. దేశపాండేపై అసెంబ్లీ అభియోగం

హక్కులసంఘ విచారణ నివేదిక

హైదరాబాదు, మార్చి 3: ప్రత్యేక హక్కును అతిక్రమించినందుకై ప్రతిపక్ష నాయకుడైన వి. జి. దేశపాండేగారిని గట్టిగా మందలించాలని ...

... తిగా తాముఉన్నా, తమపార్టీయున్నా బయటికి వెడుతున్నట్లు ప్రకటించారు. స్పీకరును ప్రత్యేకంగా సంబోధిస్తూ, "మీ రూలింగులన్నీ ఎల్లప్పుడూ అధికారంలోఉన్న పార్టీకి అనుకూలంగానే ఉంటున్నవి" అని అన్నట్లు కూడ ఆరోపింపబడింది. చాలించమని స్పీకరు మళ్లీ చెప్పినా కూడ దేశపాండేగారు చాలించక, మళ్లీ అదే ఆరోపణను చేయడమే కాక "మీ యీ ప్రవర్తనకు మేము బయటికి వెళ్లుతున్నాము. మీ ఈ పక్షపాతాన్ని మేము సులభంగా సహించము." అని చెప్పుతూ తమ సహచరులతోపాటు సభనుంచి లేచిపోయారు. పక్షపాతం చూపుతున్నారన్న నిందారోపణ అగ్రాసన మర్యాదకు చాలా భంజకమని యీ విషయమై అక్షేపణ తెలిపిన అర్జీలో పేర్కొనబడింది.

ధిక్కారానికిగాని, హక్కుల అతిక్రమణకుగాని సభ్యులను దండించే అధికారం సభవారికి కలదని ప్రత్యేక హక్కుల సంఘంవారు నిర్ధారణ చేశారు. అయినప్పటికీ, ఇలా ఈ సభలో జరగడం మొట్టమొదటి పర్యాయమే కాబట్టి ఈ సభ్యుని ప్రవర్తనను తాము తీవ్రంగా తీసుకోదలచుకోలేదని వారు తెలియజేశారు. ...

మైనంపాటి శ్రీనివాసరావుగారి అకాలమృతి

హైదరాబాదు అసెంబ్లీ సహాయ కార్యదర్శి

హైదరాబాదు, మార్చి 4: సంస్థాన శాసనసభకు సహాయ కార్యదర్శిగా పనిచేస్తున్న మైనంపాటి శ్రీనివాసరావుగారు, 41 సం|| వయస్సులో, నేటి ఉదయం గుండె ఆగిపోయి అకస్మాత్తుగా మరణించారు.

చనిపోయే వరకూ కూడ శ్రీనివాసరావుగారు దృఢంగానూ, ఆరోగ్యంగానూ ఉన్నట్లే కనిపించారు. నిన్న రాత్రి చాలా పొద్దుపోయే వరకూ శాసనసభలో యథాప్రకారంగా పనిచేశారు. నేటి ఉదయమే 91 ఏండ్ల తండ్రిని కోల్పోయి విచారంలో మునిగివున్న మిత్రులు ఆర్. మధుసూదనరావుగారిని (సహకార సంఘాల రిజిస్ట్రారు) పరామర్శ చేసి వచ్చాముని శ్రీనివాసరావుగారు నేటి ఉదయం ఆఫీసుకు వెళ్లబోయే ముందు వారి యింటికి వెళ్లారు. అక్కడ కుర్చీలో కూర్చొని, వార్తాపత్రిక చూచుకుంటూ మిత్రునితో మాట్లాడుకుంటూ ఉండగా నే ఉన్నట్టుండి ఆయనకు స్పృహ తప్పింది. వెంటనే డాక్టరును పిలిపించారు. డాక్టరు వచ్చి పరీక్ష చేసి నాడి తప్పుతున్నట్లు గ్రహించాడు. తక్షణమే ఆయనను కారులో ఉస్మానియా ఆసుపత్రికి తీసుకువెళ్లారు. ఆసుపత్రి చేరే లోపలనే, దారిలోనే మరణించారు.

శ్రీనివాసరావుగారు టంగుటూరి ప్రకాశం పంతులు గారికి మేనల్లుడు. ఒంగోలులో ప్రముఖ న్యాయవాదిగా పనిచేసిన కీ|| శే|| మైనంపాటి నరసింహారావుగారి జ్యేష్ఠ పుత్రుడు. ప్రకాశంపంతులుగారు మద్రాసు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శ్రీనివాసరావుగారు వారివద్ద అంతరంగిక కార్యదర్శిగాపని చేశారు. లాకాలేజిలో లెక్చరర్ ఉద్యోగం కూడ చేశారు. శ్రీనివాసరావుగారు మద్రాసు లాకాలేజీలో న్యాయశాస్త్రం అభ్యసించారు.

ఆయనస్మృతికి ఆయనభార్య, పలువురు కూతుళ్ళు, ఒక కొడుకు, వృద్ధురాలైన తల్లి, గంపెడంత మిత్రబృందమూ దుఃఖిస్తున్నారు.

... త్తుగా చనిపోయాడనేటప్పటికి మొదట్లో ఆమాట నమ్మలేక పోయామనీ, సహచరులందరికీ ఆయన ఎంతో ప్రేమపాత్రుడుగా ఉండేవాడనీ వైద్యాగారు చెప్పారు. ప్రతిపక్ష నాయకుడు దేశపాండేగారు కూడ స్పీకరు అభిప్రాయాలనే పురస్కరణ చేశారు. హోంమంత్రి బిందూగారు రావుగారి మృతికి విచారం వెలిబుచ్చారు. రావుగారి ముఖాన ఎప్పుడూ చిరునవ్వు తాండవిస్తూ వుండేదనీ, సభలోని అందరు సభ్యులతోనూ ఆయన సమరసంగా వుండేవాడనీ ప్రజాసోషలిస్టు నాయకుడు జి. రాజారాంగారు ప్రశంసించారు.

ముఖ్యమంత్రి రామకృష్ణరావుగారూ, తదితర మంత్రులూ, స్పీకరూ ఇంకా తక్కిన పలువురు ప్రముఖ ఉద్యోగులూ మధ్యాహ్నంగా శ్రీనివాసరావుగారి యింటికి వెళ్లి ఆయన కుటుంబానికి సానుభూతి సంతాపాలు తెలిపివచ్చారు. సాయంకాలం జరిగిన దహన సంస్కారానికి పురప్రముఖులు పలువురు హాజరయినారు. (స్వ. వి.)

ప్రాంతీయ భాషల్లో చిత్తుబిల్లుల ప్రకటన

హైదరాబాదు, మార్చి 3: ఇంగ్లీషు తెలియని సభ్యులకోసం ప్రభుత్వం వారు ముఖ్యమైన చిత్తుబిల్లులను మూడు ప్రాంతీయ భాషల్లోనూ (తెలుగు, మరాఠీ, కన్నడం) ఉర్దూలోనూ కూడ ప్రకటిస్తారని ముఖ్యమంత్రి రామకృష్ణరావుగారు నేడు శాసనసభలో తెలియజేశారు. తర్జుమాలకు సిబ్బందిని కూడ ఏర్పాటు చేశారు. భూమి సంస్కరణల బిల్లు మొట్టమొదట తర్జుమా చేస్తారు.

ప్రభుత్వ పక్షంగా వోటుచేసిన ప్రతిపక్ష సభ్యులు

అవిశ్వాస తీర్మానంలాంటి ముఖ్య ...

రాజీనామా కారణాల వివరణకు అవకాశం

ముఖ్యమంత్రికి రాజీనామా ఇచ్చిన మంత్రుల అభ్యర్థన

సికిందరాబాదు, మార్చి 3: నేడు జరిగిన కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో మాజీమంత్రులు బల్లారి బసవరాజు, పూల్చంద్ గాంధీ, జగన్నాథరావు చందార్కి గార్లు ముగ్గురూ తాము రాజీనామా యివ్వవలసి వచ్చిన పరిస్థితులనూ, కారణాలనూ సహచర సభ్యులకు సవిస్తరంగా వివరించినట్లు తెలుస్తున్నది.

గత సమావేశంలో చేసిన తీర్మానానుసారంగా తాము మంత్రివర్గాన్ని పునర్నిర్మాణం చేసిన విధానాన్ని, విశేషాలనూ పార్టీనాయకుడు రామకృష్ణరావుగారు వారికి వివరపరచి ...

... పార్టీనాయకుని అనుమతిని కూడ మాజీ మంత్రులు ముగ్గురూ కోరినట్లు సైతం తెలిసింది.

గద్వాల-ఆలంపూరు ఉపఎన్నిక

నాలుగు నామినేషన్ల ఉపసంహరణ

గద్వాల, మార్చి 2: గద్వాల-అలంపూరు నియోజకవర్గంలో ఏప్రిల్ 5వ తేదీన జరుగనున్న ఉపయెన్నికలకు యీదినం యీ క్రిందివారు తమ నామినేషన్ పత్రాలు వుపసంహరించుకున్నారు. అధికారంగా ప్రకటనకూడ జరిగింది. ఉపసంహరించుకున్నవారు.

1. శ్రీ జీ. చంద్రశేఖరరెడ్డిగారు. (స్వతంత్రజనరల్) 2. శ్రీ కె. గోపాలరావుగారు. (పి. డి. యఫ్. జనరల్) 3. శ్రీ చిన్నలక్ష్మన్న 4. శ్రీ పల్లి వే...

(గెస్. జనరల్.)

2. శ్రీ విజయమోహన్ రెడ్డిగారు (పి. డి. యఫ్ జనరల్)

3. శ్రీ డాక్టరు కె. నాగన్నగారు (కాంగ్రెస్. రిజర్వు)

4. శ్రీ పల్లి వేలు (ముషీరాబాద నివాసి) (పి. డి. యఫ్. రిజర్వు.)

5. శ్రీ పెద్దిగాడు. (స్వతంత్ర. రిజర్వు.)

యీ నిలచిన అభ్యర్థులలో పెద్దిగాడుగారు తమ వుపసంహరణ పత్రాన్ని నిర్ణీత వేళదాటి దాఖలు చేసినందున వారి వుపసంహరణ తోసివేయబడిందని రిటర్నింగ్ అధికారి తెలియజేశారు. (స్వ. వి.)

కడప జిల్లాలో అగ్నిప్రమాదాలు

కోటకపల్లిలో ఒక స్త్రీ ఐదుపశువుల దుర్మరణం

రెండు లక్షల ఆస్తి నష్టం

కడప, మార్చి 4: వేసవి ఎండలు యింకా ముదరక ముందే యీ జిల్లాలో అగ్ని ప్రమాదాలు ఎక్కువైనాయి. మొన్న రాయచోటి తాలూకా కోటకపల్లి గ్రామంలో అగ్ని ప్రమాదంవల్ల 250 యిళ్లు పరశురామప్రీతి అయినవి. ఒక స్త్రీ, ఐదు పశువులు నిలువునా తగులబడి పోయినవి. 106 కుటుంబాలు నిరాశ్రయమైనవి. ... నిరాశ్రయులైన అల్లాడుతున్న వారికి సహాయం చేయాలని, జిల్లా కలెక్టరుకు, ఉదారులైన ప్రజా ప్రముఖులకు, శ్రీ. ఆదినారాయణరెడ్డి ఎం. ఎల్. ఎ. (రాయచోటి) గారు విజ్ఞప్తి చేశారు.

రాచిన్నాయపల్లెలో 48 గుడిసెలు; 15 పుట్ల ధాన్యం పరశురామప్రీతి

కడపకు ఐదు మైళ్ల దూరంలోని రాచిన్నాయపల్లెలో హరిజనుల తాలూకు 48 గుడిసెలు తగులబడిపోయినవి. ఒక ఆవు నిలువునా కాలిపోయింది. 15 పుట్ల ధాన్యం, 8 గడ్డివాములు బూడిద అయినవి. నష్టం 15 వేల రూ.ల వరకూ ఉండవచ్చునని అంచనా.

బాలిగేపల్లిలో రెండు ఎడ్ల దుర్మరణం

కడపకు ఐదు మైళ్లలోఉన్న బాలిగేపల్లి గ్రామంలో సోమవారం రాత్రి 8 గుడిసెలు దగ్ధమైనాయి. ...

ఈ గ్రామానికి మోటారు బండ్లు వెళ్లడానికి రహదారి సౌకర్యంలేదని అందువల్ల మంటలనార్పడానికి అగ్నిమాపక దళంవారు వెళ్లలేకపోయారని తెలుస్తున్నది. (స్వ. వి.)

న్యూయార్కులో ఈడెన్

న్యూయార్కు, మార్చి 4: బ్రిటిష్ విదేశాంగమంత్రి ఈడెన్, కోశాంగమంత్రి బట్లర్ నేడిక్కడికి వచ్చారు. వీరు అమెరికన్ మంత్రులతో ఆర్థిక విషయాలగురించి సంప్రతిస్తారు.

స్టాలిన్ పరిస్థితి

(1 వ పేజీ తరువాయి)

యుటక్ టాంకు, విమాన ఉత్పత్తిశాఖకు అధ్యక్షత్వం వహించారు. వయస్సు 51 యిటీవల అనేక సందర్భాల్లో స్టాలిన్ ఇవ్వదలచిన ఉపన్యాసాలను ఆయన చదువు చేశారు. బరియా ఇంకా సోవియటు బాధకాశ్మీద అధికారం ఉన్నదనే లండన్‌వర్గాలు భావిస్తున్నారు. నాయకత్వం విషయమై బరియా, మాలెంకోవ్‌లకు తగాదా వచ్చిందనీ, దానిని సర్దుబాటు చేయటానికే స్టాలిన్ విశ్రాంతికోసం క్రిమియా వెళ్లినవాడల్లా తిరిగివచ్చాడనీ లండన్‌వర్గాలు చెపుతున్నారు.

మాస్కోకు నాయకత్వం?

ప్రపంచ కమ్యూనిస్టు నాయకత్వం ఇంకనైనా నాయకుడు మావ్‌సేటుంగ్‌కు లభించవచ్చునని వాషింగ్టన్‌వర్గాలు లభిస్తవని పశ్చిమబెర్లిన్ మేయర్ ఎర్నెస్ట్ రాయిటర భావిస్తున్నాడు.

ఇటలీ సోషలిస్టు నాయకుడు అగస్టులో స్టాలిన్‌ను కలుసుకుని ఉన్నారు మాలటోవే స్టాలిన్ అనంతరం నాయకుడు కావచ్చునని ఈయన సూచిస్తున్నాడు. ప్రస్తుతానికి అంతర్జాతీయ సైగద్యం మరింత హెచ్చవచ్చునని బెల్‌గ్రేడ్ (యుగోస్లోవియా) రేడియో ప్రకటించింది.

స్టాలిన్‌ను మొదట మతగురువుగా చేయాలని పెద్దలు ప్రయత్నించారు కాని రాజకీయాల్లో పాల్గొన్నందుకు ఆ పాఠశాలనుంచి బహిష్కరించబడ్డాడు. 16 వ ఏటికే పక్కా విప్లవాది అయిపోయి, ఇరవయ్యో సం|| నికల్లా ఉక్కుమనిషి (స్టాలిన్) అనే పేరు సంపాదించాడు.

రెండుసార్లు సైబీరియాకు ప్రవాసం పంపగా అక్కడ అన్నిటినీ వేటాడే తోడేళ్లను వేటాడి, ఏ పరిస్థితుల్లోనయినా ఉక్కుమనిషే, నటిపించుకున్నాడు. ...

స్టాలిన్ రెండుసార్లు వివాహం చేసుకున్నాడు. ఇద్దరూ మరణించారు. ఆయన కుమారుడు వాసిలీ విమానదళం లెఫ్టినెంట్ జనరల్.

భారత కమ్యూనిస్టుపార్టీ ఆందోళన: మాస్కోకు తంతి

న్యూఢిల్లీ, మార్చి 4: మార్షల్ స్టాలిన్ చాలాజబ్బుగానున్నారనే వార్తను ఆదుర్దాపలిబుచ్చే కేబిలు వార్తను భారత పార్లమెంటరీ కమ్యూనిస్టుపార్టీవారు మాస్కోలోని సోవియట్ కమ్యూనిస్టుపార్టీకి పంపారు "మానవకోటి అగ్రనాయకుడు చాలా జబ్బుగా వున్నారనేవార్త లక్షోపలక్షల ప్రజలకు సంతాపకారణమైంది. మా తలంపులన్నీ కామ్రేడ్ స్టాలిన్ మీద నేవున్నాయి. ఆయన స్వస్థులవుతున్నారనే వార్తకోసం యెదురుచూస్తున్నాం." అని కేబిలు వార్త తెలుపుతున్నది.

ఇట్టివార్తనే సింహళ కమ్యూనిస్టు పార్టీవారు మాస్కోకు పంపినట్లు కొలంబోవార్త తెలుపుతున్నది.

చేకొగితానికి పండిత నెహ్రూ ప్రోత్సాహము

స్టేట్సుకౌన్సిలులో ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 4: కేంద్రప్రభుత్వశాఖలు చేతితో చేసిన కాగితాన్ని వాడేటట్లు చేయడానికి గత రెండు మూడు సంవత్సరాల్లో నేను బహు శ్రమపడ్డాను. తత్ఫలితంగా కేంద్ర ప్రభుత్వంలో చేకాగితం వాడకం హెచ్చింది అని నేడు స్టేట్సుకౌన్సిలులో ప్రధాని నెహ్రూ ప్రకటించారు.

శ్రీ దేవకీనందన్ నారాయణ్ ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రధాని ఇంకాయిలా అన్నారు: "చేకాగితం ఉపయోగమును ప్రోత్సహించడంలో కేంద్రంకంటె అనేక రాష్ట్రప్రభుత్వాలే ముందంజ వేసినవి. కాని చేకాగితం ఉపయోగంలో ఒక చిక్కు వున్నది. ఈరోజులలో చాలా వుత్తరాలు విమానటపాలో వెళ్లుతున్నవి. చేకాగితం చాలా మందంగా వుంటుంది.

వాణిజ్యశాఖమంత్రి శ్రీ కృష్ణమాచారిగారు ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రభుత్వంవారు 1949-50 సం||ములో 12 రీములు, 1950-51 సం||ములో 42 రీములు చేకాగితం కొనివుండ 1951-52 లో 1,200 రీములు కొన్నారని తెలిపారు.

ఎన్నికలలో ఆహారశాఖ ఉపమంత్రి జోక్యం

మైసూరు ఎసెంబ్లీ ఉపఎన్నికలో కాంగ్రెసుకు తోడ్పడాలని కోరుతూ కేంద్రప్రభుత్వ ఆహారశాఖఉపమంత్రి శ్రీ కృష్ణప్ప మైసూరు గ్రామాధికారులకు వ్రాసిన ఉత్తరాలను ఒక కమ్యూనిస్టు సభ్యుడు స్టేట్‌కౌన్సిలువారి ...

... వెళ్లడి అయినప్పుడు స్టాలిన్ మాస్కోలోనే వుండడంలో విశేషం వుంది. సామాన్యంగా ప్రతి ఏడాదీ ఆ నెలల్లో ఆయన క్రిమియాలో వుండేవారు. మాలెంకోవ్ దేనియా తీవ్రంగా తగూపడుతున్నారని తెలిసి, మధ్యవర్తిత్వం నెరపడానికే ఆయన విశ్రాంతి తీసుకోవడం విరమించి మాస్కోకు తిరిగివచ్చి వుంటారు. ఆయన తదనంతరం ఎవరు గద్దె ఎక్కాలన్న విషయమై తీవ్రమైన పోరుతప్పదు.

బెల్‌గ్రేడ్: స్టాలిన్ మరణిస్తే అంతర్జాతీయ రంగంలో వైషమ్యం తాత్కాలికంగా హెచ్చవచ్చు. ఆయన తర్వాత అధికారానికి వచ్చేవారు తమ అంతర్విభేదాల పరిష్కారానికై పరదేశాల సహాయం అపేక్షించవచ్చు.

పారిస్: ఇటీవల 'డాక్టర్ల కుట్ర' వెల్లడి అయినప్పుడు స్టాలిన్ మాస్కోలోనే వుండడంలో విశేషం వుంది.

వియన్నా: స్టాలిన్ అసలు ఈపాటికి చనిపోయే వుంటారు. లేకపోతే ఆయన జబ్బునుగురించి సోవియట్ ప్రభుత్వం అంత వివరంగా తెలపదు.

రోమ్: 'మహావిపత్తు సంభవించడమే జరిగితే స్టాలిన్ తర్వాత ఆ స్థానం వహించేది మాలటోవ్' అనే నా ఉద్దేశం' అని కమ్యూనిస్టు సంబంధంగల ఇటాలియన్ సోషలిస్టుపార్టీ నాయకుడు పీట్రో నెనీ అన్నారు.

ఐసెన్‌హోవర్ ప్రకటన

వాషింగ్టన్: 'సోవియట్ అధిపతి అస్వస్థతవల్ల అసంఖ్యాక రష్యన్లు ఆందోళితులైవున్న ఈ సమయంలో అమెరికాలో అందరి మనస్సులూ వారిమీదనే వున్నవి.' అని అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ ఒక ప్రకటన చేశారు. రష్యన్లకూ ప్రపంచంలోని ప్రజలందరికీ తండ్రియైన ఆ దేవునిబిడ్డలే. ప్రజలందరికిలాగే రష్యనులకూడా ప్రపంచంలో స్నేహ సంభరిత, శాంతియుత వాతావరణం వుండాలని వాంఛిస్తారు. ప్రభుత్వ వ్యక్తుల ప్రసక్తి లేకుండా అమెరికన్లు ఎల్లప్పుడూ చేసే ప్రార్థన, ఆ విశాలదేశంలోని ప్రజలను ఆ సర్వరక్షకుడు కాపాడి, వారంతా శాంతి సుహృద్భావాల కొలవాలమైన ప్రపంచంలో ఎవరి బ్రతుకులు వారు బ్రతకడానికి అవకాశం కల్పించాలనే అని ఆ ప్రకటనలో వుంది.

ఐసెన్‌హోవర్ సోవియట్ రాయబారి కార్యాలయానికి లాంఛనపూర్వకమైన సందేశం ఏమీ పంపలేదు.

లండన్: ప్రధానమంత్రి చర్చిల్‌కు స్టాలిన్ సుస్తీవార్త రావడంతోటే తెలియచేయబడింది. ఆయన ఆవెంటనే ఆదుర్దా తెలుపుతూ సోవియట్ రాయబారి ఆంద్రీ గ్రోమికోకు ఒకసందేశం పంపారు. స్టాలిన్ స్థితినిగురించి ఎప్పటికప్పుడు తమకు తెలుపుతూ వుండాలని కూడా ఆయనలో కోరారు.

ఇదిట్లా వుండగా ప్రజాసికంలో మాత్రం చాలా ఆదుర్దా కనిపించింది. ఒకవేళ స్టాలిన్ చని...

స్టాలిన్ అస్వస్థతపై ప్రపంచ రాజధానులలో వెల్లడైన భావాలు

యుద్ధం దగ్గరవుతుందా, దూరమవుతుందా అన్న విచికిత్స

లండన్, మార్చి 4: మార్షల్ స్టాలిన్ 'జబ్బుతో పడిపోయా'డన్న వార్త విశ్వప్రజానీకానికి ఒకేఒక ప్రధాన ప్రశ్న కలిగించింది. ఇందువల్ల యుద్ధం దగ్గరవుతుందా దూరమవుతుందా అన్నదే ఆ ప్రశ్న.

... పోవడమే సంభవిస్తే సోవియట్ ప్రజలకే కాక యావత్ప్రపంచానికీ ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడుతుందన్న అభిప్రాయం ద్యోతకమైంది. "స్టాలిన్ జీవించివున్నన్నాళ్ళూ శాంతి వుంటుంది" అనేది బ్రిటిష్ రాజకీయవేత్తల నోళ్ళలో పదేపదే వచ్చేమాట. అంచేత యీ సుస్తీవార్త చాలా అదురా కలిగించింది.

... పార్లమెంటు కమ్యూనిస్టుపార్టీ నాయకుడు పి. సుందరయ్యగారిని ఇంతవరకూ ఆయన నివసిస్తున్న నంబర్ ఒకటి, విండ్సర్ ప్లేస్‌నుంచి బలవంతాన బయటికి పంపిన విషయమై నేడు ప్రజాసభలోనూ, స్టేట్స్‌కౌన్సిల్ లోనూ ప్రస్తావనవచ్చి, రెండుసభల నుంచీ కమ్యూనిస్టు సభ్యులు నిష్క్రమించారు. కౌన్సిల్‌లో సుందరయ్యగారి చర్యను ప్రతిపాదించగా అధ్యక్షుడు డా|| రాధాకృష్ణన్ అంగీకరించలేదు.

సుందరయ్యగారు నేడు నంబర్ ఒకటి విండ్సర్ ప్లేస్ ఆవరణలో విలేఖరులతో మాట్లాడుతూ కొందరు వ్యక్తులు-ముఖ్యంగా కాంగ్రెసు కార్యదర్శి యు. ఎస్. మల్లయ్య ఈ ఇంటివసతి సమస్యను సాకు చేసుకుని తమ పార్టీ కార్యకలాపాలకు ఆటంకం కలిగించ ప్రయత్నిస్తున్నట్లు ఆరోపించారు.

[ఇందుకు సంబంధించిన తొలివార్తలు 6 వ పేజీలో ప్రకటింపబడినవి.]

ఢిల్లీ వసతిగృహంలోనుంచి సుందరయ్యగారికి ఉద్వాసన

పోలీసులపై లోగడ తీసుకున్న చర్యలు

మదరాసు, మార్చి 5: సిటీ పోలీసులలో పరివర్తనం పశ్చాత్తాపం కనిపించినందున మదరాసుప్రభుత్వం గత జనవరి సంఘటనల సందర్భముగ చర్య తీసుకొనిన పోలీసులఎడల దాక్షిణ్యం చూపి ప్రాసిక్యూషనులను ఉపసంహరించుటకు నిశ్చయించింది.

ఈ సందర్భమున మదరాసు ప్రభుత్వం ఇవ్వాళ ఈ క్రిందిప్రకటన చేసింది.

"ఈ సంవత్సరం జనవరి మాసారంభంలో అసభ్యంగ అశాస్త్రీయంగ ప్రవర్తించినందుకు ఇండియన్ పీనల్ కోడ్ క్రింద నేరము చేసినందుకు కొంతమంది పోలీసులపై ప్రభుత్వం చర్య తీసుకొని ప్రాసిక్యూషన్ చేయవలసి వచ్చింది.

నగరపోలీసు వర్గాలలో ప్రభుత్వ చర్య ఫలితముగ వాతావరణం చక్కపడినందువనూ ప్రాసిక్యూటు చేయబడినవారిలో చాలమంది దుస్సలహాల్లు, ఇతరుల ప్రేరణవల్ల వ్యవహరించినవారైనందువనూ వారిఎడల దాక్షిణ్యం చూపి ప్రాసిక్యూషన్లను ఉపసంహరించుటకు ప్రభుత్వం నిశ్చయించింది.

శ్రీ నాయకంటి శంకరరెడ్డిగారు

మదరాసు, మార్చి 5: స్థానికపాలన మంత్రి శ్రీ నాయకంటి శంకరరెడ్డిగారు ఢిల్లీనుండి విమానంలో ఇవ్వాళ మదరాసుకు తిరిగివచ్చారు.

ఆంధ్రనాయకులలో ఏకీభావసాధనకు కృషి చేయుటకు నిమిత్తం శ్రీ శంకరరెడ్డిగారు 2 తేదీ రాత్రి బయలుదేరి ఢిల్లీ వెళ్లారు. ఢిల్లీలో వీరు ప్రధానమంత్రి నెహ్రూగారిని కలుసుకొని ఆంధ్రరాష్ట్ర స్థాపన సమస్యలుగురించి ...

ఆళవందారుహత్య కేసు

సెషన్సు విచారణ ప్రారంభం

మదరాసు, మార్చి 5: నగరవర్తకుడు ఆలవందార్ హత్యకేసు ఇవ్వాళ న్యా|| ఎ. ఎస్. పి. అయ్యర్ ముందు సెషన్సు విచారణకు వచ్చింది.

కోర్టు యావత్తూ ప్రేక్షకులు, ముఖ్యంగ స్త్రీలతో నిండిపోయింది. న్యాయమూర్తి ఎ. ఎస్. పి. అయ్యర్ భార్యకూడ ప్రేక్షకులలో వుంది.

ముద్దాయిలు పి. సి. దేవానన్, దేవకీ దేవానన్‌లను న్యా|| ఎ. ఎస్. పి అయ్యర్ ముందు హాజరుపర్చారు.

కోర్టుక్లర్కు చార్జిషీటు చదివిన తరువాత ముద్దాయిలు ఇద్దరు నిర్దోషులమని చెప్పుకున్నారు.

స్టేటుప్రాసిక్యూటరు శ్రీ గోవిందస్వామినాథన్ జ్యూరీని ఉద్దేశించి "ఈ కేసు సందర్భంలో విపుల ప్రచారం జరిగిందనీ అందువలన దానిని గమనించకుండా మీ ఎదుట వున్న సాక్ష్యమును బట్టి కేసును పరిశీలించవలసిం"దని విజ్ఞప్తి చేశారు.

న్యూయార్కు దూదిమార్కెట్

న్యూయార్కు, మార్చి 4. నేటి ప్రారంభ ధరలు:-జులై 33.85

ముగింపు ధరలు:-జులై 33.70.

మదరాసు ధరలు

మదరాసు, మార్చి 5:

బంగారు-వెండి నేటిమధ్యాహ్నం 1 గంటకు

సవరను 1-కి ఎడ్వర్డు మొహ్రు సెల్సుటాక్సుతో సహా	రూ.	69-2-0
పెట్టాబంగారు తులం	రూ.	89-6-0
మామూలు బంగారు	రూ.	87-8-0
సీమవెండి తులం100 కి రెడి		168-0-0

వేరుశనగ:

(581 పౌ|| 1-కి ఎప్పటోస్తా గిడ్డంగులు మెషిన్- సేల్సుటాక్సుతో సహా)

కొత్త సరకు	రూ.	185-187
వేరుశనగనూనె ఎక్సుపెల్లర్ టిలో 8% (500పౌ.) రెడి చిల్లరధర	రూ.	382-0-0
టెంకాయనూనె (87½ పౌనులు గల) అంబుమార్కు	రూ.	83-12-9
ఎం.ఎస్. బ్రాండ్ డబ్బా		83-12-9
ఎవరెస్టు	,, రూ.	83-8-9
సిలం లోటస్ హ్యాస్‌బ్రాండ్ 87½పౌ.	రూ.	25-0-9

మణిలానూనెధర విపరీతంగా పెరిగింది.

తమలం

500 పౌనులు గల బారువ ఒకటికి తిరువట్టూరు	రూ.	340-0-0

పంచదార

పారీ, ఉయ్యూరు, హాస్పేట్, సితానగరం, పెద్దాపురం	రూ. 86-8-9, 86-12-9

హైదరాబాద్ మార్కెట్ ధరలు

(సప్లయిదారు సుబ్బా బుచ్చయ్యగారి వెంకటేశం.)

హైదరాబాద్, మార్చి 5:

బంగారం తు. 1-కి	104-0-0
వెండి 100 తు.	198-0-0
పసుపుపల్లా	50-78-0-0
పెసలు	55-0-0-58-0-0
కందులు	59-12-0, 60-0-0
మినుములు	66-0-0, 68-8-0
లంకలు	53-5-0-54-0-0
ఉలవలు	81-8-0-82-0-0
కందిపప్పు పెద్దది	62-63-0-0
కందిపప్పు చిన్నది	57-0-0-55-0-0
పెసరపప్పు	92-93
మినప పప్పు	95-96-0-0
వేరుశెనగపప్పు	95-95-8-0
ఆముదాలు	65-0-0-65-4-0
చింతపండు	55-0-0-63-0-0
మిర్చి	115-0-0-185-0-0
కుసుమలు	46-8-0-46-12-0
ధనియాలు	10-0-0-11-8-0
అవాలు	10-0-0-10-8-0
ఉల్లిగడ్డలు	12-0-0-19-0-0
నువ్వులు	92-104

బొంబాయి మార్కెట్

బొంబాయి, మార్చి 5:

నేటిమధ్యాహ్నం 2 గంటలకు బొంబై వెండి బంగారు మార్కెట్ ధరలు.

వెండి(100 తు.)	165-14-0
బంగారం (1 తు.)	88-8-0
సావరిన్	58-8-0

కలకత్తా ధరలు: వెండి 164-11-0; బంగారం 89-4-0, సావరిన్ 58-0-0.

ప్ర క ట న

1953-54 సంవత్సరమునకు పశ్చిమ గోదావరి జిల్లా బోర్డునకు కావలసిన స్టేషనరీ సామానులు సరఫరా చేయుటకున్నూ, ఇరియు అచ్చుపని చేయుటకున్నూ, 11-3-1953 తేదీని మధ్యాహ్నము 4 గంటలవరకు సీలు చేయబడిన టెండర్లు తీసికొనబడును.

టెండర్లు నిర్ణీతమైన టెండరు ఫారములపైననే దాఖలు చేయవలెను. టెండరు ఫారములు సెట్టు ఒకటికి రు. 3-0-0 చొప్పున ఖరీదు చెల్లించి, దరఖాస్తుపై ఏలూరు పశ్చిమ గోదావరి జిల్లా బోర్డు ఆఫీసునుండి పొందవచ్చును. టెండరు షరతులు కలిగియున్న నోటీసులు కాపీలు దరఖాస్తుపై ఉచితముగా సరఫరా చేయబడును.

ఎం. సీతారామదాసు,
ప్రెసిడెంటు, జిల్లా బోర్డు.
ఏలూరు (ప. గో. జిల్లా).

టెండరు నోటీసు

డిపార్టుమెంటు ఆఫ్ ఇండస్ట్రీస్ & కామర్సు, మద్రాసు.

1953-54 సంవత్సరమునకు దిగువ వివరించిన ప్రకారము ఈ డిపార్టుమెంటు తాలూకు ప్రభుత్వ వ్యాపార సంస్థలకు సప్లయి చేసి, రవాణా చేయుటకు 1953 మార్చి 20-వ తేది వరకు సీలు వేసిన కవరులో టెండర్లు కోరబడుచున్నవి. సప్లయి కావలసిన సరకుల వివరములు, షరతులు, యితర వివరాలు గల స్పెసిఫికేషనులు, ఆయా ఇన్‌స్టిట్యూషన్ తాలూకు ఆఫీసరు ఇన్ - ఛార్జి గారి ద్వారా ఫారము సొమ్ము రు 2-0-6 లు చెల్లించి పొందవచ్చును. ఇందులో (సేలు టాక్సు చేరియున్నది) ఈ సొమ్ము వాపసు ఇవ్వబడదు

1. గవర్నమెంటు ఆయిల్ ఫ్యాక్టరీ, కోజికోడ్ — ప్యాకింగు కేసులు, సీసాలు, కొప్పరాల్సు, కర్‌ప్ టెయి నర్లు వగైరాలు
2. కేరళ సోప్ ఇన్‌స్టిట్యూట్, కోజికోడ్ — వెజిటబుల్ ఆయిల్సు, కొవ్వు, కర్పూర తైలపు మడ్డి, వంటసోడాలు, కెమికల్సు వగైరాలు ప్యాకింగు సామగ్రి, చెక్క లిట్ కొట్టాలు, పార్సెలు.
3. గవర్నమెంటు సెరామిక్ ఫ్యాక్టరీ, గూడూరు — బంకమన్ను, సుద్దలు; బొగ్గు, రసాయనములు వగైరాలు, ప్యాకింగ్ సామగ్రి, ఫిల్టరు గుడ్డ.
4. గవర్నమెంటు హైడ్రోజనేషన్ ఫ్యాక్టరీ, కోజికోడ్ — కెమికల్సు, ఫిల్టరుగుడ్డ, వెజిటబుల్ ఆయిల్సు, బొగ్గు, డబ్బాలు వగైరాలు.
5. గవర్నమెంటు సిల్కు ఫిలేచర్ — కొళ్ళేగాల్, గోగ్సు, జరీ.
6. ఆంధ్ర పేపర్ మిల్సు, రాజమండ్రి, — వేస్ట్ పేపరు, ప్యాకింగు సామానులు, బొగ్గు, వంటసోడాలు, మెషిను స్ప్రింగులు, కెమికల్సు, రంగులు, కాగితపు సామగ్రి, ఎలెక్ట్రికల్ & మెకానికల్ ఇంజనీరింగు స్టోర్సు; ప్రభుత్వపు ఆఫీసు నుండి ప్రోగు చేసిన పాత పనికిరాని పేపరు; పెద కొగ్గును ఎగుల గోట్టులు, ఇన్సులను ఇస్త్రీ చేయుట వగైరా.

యం టి రాజు,
డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ & కామర్సు

టెండరు నోటీసు

పెద్దాపురం మునిసిపాలిటి.

[illegible] హాలు లు, [illegible] సామగ్రి, [illegible] ఆయిలు, గ్రీసు సప్లయి చేయుటకున్ను, ప్లంబింగు, డ్రైనేజి పనులు చేయుటకున్ను, [illegible], మురుగు నీరు తోలు బండ్లకు [illegible] రిపేర్లు [illegible] చేయుటకున్ను, 1953 మార్చి 14-వ తేది పనివారము సాయంత్రం 4 గంటలవరకు సీలు వేసిన కవర్లలో టెండర్లు దిగువ సంతకదారుకే గాని, వారి అధికారము పొందిన వారికే గాని అంగీకరింపబడును. ఫారము ఒకటికి 0-8-0 అణాలు చెల్లించి, టెండరు ఫారములు మునిసిపల్ ఆఫీసు నుండి తీసికొనవలెను. టెండరు షరతులు గల నోటీసు కావలసినవారికి దరఖాస్తుపై ఉచితముగా పంపబడును.

(సం) Th. రంగారావు,
పెద్దాపురం, 2-3-1953. కమీషనరు, మునిసిపల్ ఆఫీసు.

సినిమా థియేటర్ పనివారి తగాదా తీర్పు

మద్రాసు, మార్చి 2: సెరంబూర్ ఒక సినిమా టాకీస్ యజమానులకు, కార్మికులకు మధ్య వచ్చిన తగాదా గురించి మద్రాసు పారిశ్రామిక ట్రిబ్యునల్ 1952 జూన్‌లో తీర్పు చెప్పింది. ఆ తీర్పు 1952 జూలై గెజెట్‌లో ప్రకటింపబడింది. ఈ తీర్పుపై లేబర్ అప్పిలేట్ ట్రిబ్యునల్‌కు అప్పీలు దాఖలు చేయబడింది. అప్పిలేట్ ట్రిబ్యునల్ తీర్పును పూర్తిగా తోసిపుచ్చి, ఉభయపక్షాలకు పూర్తి అవకాశమిస్తూ పునర్విచారణ జరపాలని ఆదేశించింది. తదనుగుణంగా విచారించి, ట్రిబ్యునల్ కింది సిఫార్సులతో తీర్పు చెప్పింది.

1. జీతప్రమాణాల సవరింపు- రాబోయే పట్టికలో తీర్పులో వివిధ కార్మిక వర్గాలకు నిర్ణయింపబడిన జీతప్రమాణాలు ఈ టాకీసుకు కూడా వర్తింపజేయబడాలి.

పాకీవారు - రూ. 20 - ½ - 25; ఊడ్చేవారు - రూ. 20 - ½ - 25; ఆఫీసు కుర్రవాడు - రూ. 22½ - ½ - 27½; బోటుమాలి - రూ. 25 - ½-30; కాపలాదారుడు - 25 ½ 30; కలెక్టర్ రూ. 35 - 1 - 45; బుకింగ్ గుమాస్తా రూ. 40 - 1 - 50; ఎలెక్ట్రిషియన్ - 50 1 - 60; అసిస్టెంటు ఎలెక్ట్రిషియన్ - రూ. 30 - 1 - 40; ముఖ్య ఆపరేటర్ - రూ. 80 - 2 - 100; మొదటి అసిస్టెంటు ఆపరేటర్ - రూ. 70 - 1 - 80; రెండవ అసిస్టెంట్ ఆపరేటర్ - రూ. 50- 1 - 60; అప్రెంటిస్ ఆపరేటర్ - రూ. 20; మేనేజర్ - రూ. 125 - 5 - 150; అసిస్టెంట్ మేనేజర్ - రూ. 100 - 5- 125.

మేనేజర్, ముఖ్య ఆపరేటర్, ముఖ్య బుకింగ్ గుమాస్తా, ముఖ్య ఎలెక్ట్రిషియన్, అసిస్టెంట్ ఎలెక్ట్రిషియన్ పైచెప్పిన ప్రకారం మూల వేతనాలను, వేతనాభివృద్ధిని పొందుతారు. అసిస్టెంట్ ఆపరేటర్లు, అసిస్టెంట్ బుకింగ్ గుమాస్తాలు, టికెట్ కలెక్టర్లు, ఆఫీసు కుర్రవాళ్లు, కాపలాదార్లు, ఊడ్చేవారు, పాకీవాళ్లు వారి తరగతుల్లో ఆఖరుతరగతికి నిర్ణయింపబడిన జీతాలను, జీతాల అభివృద్ధిని పొందుతారు. ఎందుకంటె వీరిలో ప్రత్యేక తరగతులు లేవు.

1952 జనవరి 1 నుంచి వేతన ప్రమాణాలు అమలులోకి వచ్చినట్టు భావింపబడాలి. ఇప్పటి వేతన స్థాయితో ఈ ప్రమాణాలు వికిభవిస్తే ఏలే. లేని సందర్భములలో, ఇప్పుడు పొందుతున్న వేతనానికి తిరుపరి హెచ్చింపును కార్మికులు పొందుతారు. ఈ ప్రమాణాలకన్న ఇప్పుడు అధికంగా సంపాదిస్తుంటె, అందుకు భిన్నం ఉండదు. ప్రతి నెలకు ఇవ్వవలసిన జీతాన్ని తరువాతి నెల 7 వ తేదీకి చెల్లించాలి.

కరువుభత్యం- జీవన వ్యయ సూచీ సంఖ్యలో 160 పాయింట్లకు పైన ప్రతి మూడు పాయింట్లకు 3 అణాల చొప్పున కార్మికులకు కరువుభత్యం చెల్లించాలి.

1950 కి బోనస్- 1950 సంవత్సరానికి కార్మికులు పొందిన మూలవేతనాల్లో 1/6 వంతుకు సమానమైన బోనసు ఇవ్వాలి. ఈ బోనస్ ఇప్పుడు ఉద్యోగంలో ఉంటూఉన్న వారికే కాక, 1950 తర్వాత మానేసినవారికి కూడా చెల్లించాలి. 1950 లో కొంతకాలమే పనిచేసినవారికి ఆ ప్రకారమే చెల్లించబడుతుంది.

ప్రావిడెంట్ నిధి లేక గ్రాట్యుటీ- ప్రావిడెంట్ నిధిని ఆరంభించాలి. ప్రతి కార్మికుడు తన మూలవేతనపు ప్రతి రూపాయికి ఒక అణాను నిధికి చెల్లించాలి. యజమానులు తత్సమానమైన వంతాను చెల్లిస్తారు.

కార్మికుల హక్కులు- టాకీస్ నిర్వహణ ఏవిధంగా మారినా, కార్మికుల హక్కులకు భంగం ఉండదు.

పనివారల కుటుంబాలకు ఉచితంగా పాస్‌లు- ప్రతి కార్మికునకు ఒక పాస్ ఉచితంగా ఇవ్వబడుతుంది. ఇది అతని కుటుంబానికి, అంటె అతనికి అతని భార్యకు, అతని పిల్లలకు వర్తిస్తుంది. ప్రతి కొత్త చిత్రానికి ఒక ఆటకు ఉపయోగిస్తుంది. ఇంకెవరికైనా ఆ పాస్ ఉపయోగించబడినదని తెలిస్తే, తెలిసిన తేదీనుండి ఒక ఏడాదివరకూ పాస్ నిరుపయోగం చేయబడుతుంది.

హెచ్చుటైమ్ అలవెన్సు- వారానికి 16 ఆటలకు అధికంగా ఆడిన ప్రతి అదనపు ఆటకు రోజు వేతనంలో 7/1 వంతు కార్మికులకు హెచ్చుటైమ్ అలవెన్సుగా ఇవ్వబడుతుంది.

తీర్పులో ఏ అంశం [illegible] ఆయాలుగా ప్రత్యేకంగా నిర్ణయింపబడకపోతే, తీర్పు గెజెట్‌లో ప్రకటింపబడిన తేదీనుంచి నెలలోపు ఆ అంశం అమలులోకి వస్తుంది. ఈ తగాదా ఖర్చుకింద కార్మికులకు రూ. 50 లు చెల్లించాలి.

లేబర్ అప్పిలేట్ ట్రిబ్యునల్ తీర్పు [illegible] ఇవ్వబడి ఉంటుందని ఆ ట్రిబ్యునల్ చెప్పింది కాబట్టి, యజమానులు కార్మిక సంఘానికి ఆ ట్రిబ్యునల్ విధించిన ఖర్చులను చెల్లించాలి.

శ్రీ ఎ. వి. శెట్టి

[illegible]

'వ్యాకరణంతో పిల్లల్ని విసిగించవద్దు'

ఉపాధ్యాయులకు ముఖ్యమంత్రి హెచ్చరిక

మధుర, మార్చి 3: మధుర కాలేజి డైరెక్టరుగారు ఉపన్యసించిన సందర్భంలో ముఖ్యమంత్రి రాజాజీ ప్రస్తుత విద్యా విధానాన్ని నిశితంగా విమర్శించారు. మాతృభాష సక్రమంగా నేర్పవలసిన శ్రద్ధ వహించడం లేదంటూ, వ్యాకరణంతో పిల్లలను విసిగించరాదన్నారు. వ్యాకరణం కూడా ఒక శాస్త్రమనీ, భాష బాగా వచ్చిన తరువాతే విద్యార్థులు వ్యాకరణం సావధానంగా నేర్చుకోవాలనీ రాజాజీ వివరించారు.

రాజాజీవద్దకు మధుర కార్మికుల రాయబారం

మధుర, మార్చి 2: కమ్యూనిస్టుల ఆధీనంలో వున్న మధుర గుడ్డలమిల్లులలో పనిచేసే సుమారు 150 మంది కార్మికులు ఈ వేళ నివాదాలతో ముఖ్యమంత్రి బసచేసి వున్న సర్క్యూట్ భవనం వద్దకు బయలుదేరగా సర్క్యూట్ హౌస్ గేటు వద్ద అధికారులు వారిని ఆపివేశారు. ఆ తరువాత కార్మికుల ప్రతినిధులలో ఒకరు ముఖ్యమంత్రిని సందర్శించి, కార్మికులకు నాలుగు నెలలబోనసు ఇప్పించాలంటూ ఒక విజ్ఞాపనపత్రం సమర్పించారు.

ప్రస్తుతం జబ్బుగావున్న కలెక్టరు ఎమ్. ఎస్. అరుణాచలంగారిని రాజగోపాలాచారిగారు ఈవేళ వుదయం స్వయంగా వెళ్లి చూచివచ్చారు.

భాషనుబట్టి రాష్ట్ర విభజన

అంతమంచిది కాదని రాజాజీ అభిభాషణ

గాంధీగ్రామ్ మధుర, మార్చి 3: సమష్టి కుటుంబంలోని సోదరులలాగా సుఖంగా యింతకాలం కలిసి మెలసి వుంటూవున్న ఆంధ్ర, తమిళులను విడదీసి ఆంధ్రరాష్ట్ర ఏర్పరచడమనేది చాలా బాధాకరంగా వున్నదని ముఖ్యమంత్రి రాజగోపాలాచారిగారు నిన్న ఇక్కడికి సమీపంలో వున్న ఒక గ్రామంలో ప్రసంగిస్తూ అన్నారు. ఏమైనప్పటికీ తమకు వేరే రాష్ట్రం కావాలని ఆంధ్రులు కోరారు. కనుక ఆంధ్రరాష్ట్ర ఏర్పరచడమే మంచిదనీ, మద్రాసునగరం మీద ఆంధ్రులకు హక్కులు లేవనేటట్టు భావసుతథారంగా చేసుకుని రాష్ట్రవిభజన చేయడం మంచిది కాదని కూడా రాజాజీ ఆసభలో అన్నారు. (పి. టి. ఐ)

ఉపనయనము

మద్రాసు, మార్చి 2: క్రైటీరియన్ పబ్లిసిటీ లిమిటెడ్ మేనేజరును, సుప్రసిద్ధ చిత్రకారులును అగు శ్రీ కె. జి. లక్ష్మీనారాయణన్ (రవి) గారి కొడుకు ఉదయము తమ పుత్రులు చి॥ కె. యల్. రామగోపాల్, చి॥ కె. యల్. రామదాసు గార్ల ఉపనయనము 12, విద్యాపీఠవీధి, మైలాపూరులో తమ స్వగృహమున వైభవముగ జరిపిరి. బంధుమిత్రులు, పురప్రముఖులు అనేకులు వచ్చి వటువుల నాశీర్వదించి కొన్నాళ్లు బడిపించిరి. సాయంత్రము అతిథిసత్కారము, రాత్రిభోజనము విందు జరిగెను.

* * *

అసోసియేటెడ్ అడ్వర్‌టైజర్స్ అండ్ సర్వీస్ ప్రొప్రయిటరు శ్రీ యల్. కె. లక్ష్మీరాఘవన్ గారు తమ పుత్రులు చి॥ యల్. శ్రీనివాసరాఘవన్, చి॥ యల్. కల్యాణరాఘవన్‌ల ఉపనయనము నేటిఉదయం "విద్యాగృహ" 155 లాయిడ్సురోడ్డు రాయపేట మద్రాసు నందు వైభవముగ జరిపినవి. బంధుమిత్రులు, పురప్రముఖులు అనేకులు వచ్చి, వటువుల నాశీర్వదించి కొన్నాళ్లు బడిపించిరి. సాయంత్రము అతిథిసత్కారము, రాత్రిభోజనము విందు జరిగినవి.

'క్రాస్‌వర్డు పజిల్సు' పోటీలు జరిపే దొంగ కంపెనీలు

బరోడా, మార్చి 2: దక్షిణ భారతంలో "క్రాస్‌వర్డు" పోటీలు జరిపే కొన్ని కంపెనీల విషయమై సాక్ష్యం సేకరిస్తున్న కేంద్రీయ పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ వి. వేంకట సుబ్రహ్మణ్యం నిన్న యిక్కడికి వచ్చారు.

18 బోగస్ కంపెనీల విషయమై విచారణ జరుగుతున్నదని ఆయన అన్నారు. "క్రాస్‌వర్డు పజిల్సు" పోటీ [illegible] ప్రకటనలు [illegible] కలిగించే, [illegible] పోటీలు జరుపుట. [illegible] అని ఈ అధికారి అన్నారు.

ఈ రాత్రి ఆయన ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

ఆంధ్ర తెలంగాణాలకు ప్రత్యేక పోస్టల్ సర్కిల్

పశ్చిమ గోదావరి తంతితపాలా పనివారల సంఘ మహాసభ విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

తణుకు, మార్చి 4: "యావదాంధ్ర దేశంలోనూ 3 వ వంతు పోస్టాఫీసులున్న, ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలకు ప్రత్యేక పోస్టలు సర్కిలును వెంటనే ఏర్పాటు చేయా"లని ఫిబ్రవరి 28, మార్చి 1 తేదీలలో యిక్కడ జరిగిన పశ్చిమ గోదావరిజిల్లా తంతితపాలా సంఘ పనివారల సంఘ మహాసభలో ప్రభుత్వాన్ని అర్థిస్తు తీర్మానం చేశారు.

కె. ఎల్. నరసింహం ఎం. పి. గారి అధ్యక్షత జరిగిన యీ మహాసభకు జిల్లా వివిధ ప్రాంతాలనుండి దాదాపు 800 మంది ప్రతినిధులు వచ్చారు.

1 వ తేదీ సాయంకాలం బ్యాండు మేళాలతో, 800 మంది ప్రతినిధులు పట్టణ ముఖ్యవీధులగుండా ఊరేగింపు జరిపారు. అనంతరం టవున్ హాలులో ఆంధ్ర స్టేట్ యూనియన్ నాయకులు పార్లమెంటు సభ్యులు అయిన కె.ఎల్. నరసింహంగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. ఆహ్వాన సంఘాధ్యక్షులు ముళ్ళపూడి హరిశ్చంద్రప్రసాదు, ఎం.ఎల్. ఏ. గారు సభ్యులకు ప్రతినిధులకు స్వాగతం చెప్పారు. జనాబ్ ఎం. ఎ. హాదీ పోస్టలు (మూడవ రెంజి ప్రెసిడెంటు) గారు ప్రారంభోపన్యాసం చేశారు.

అధ్యక్షులు నరసింహారావుగారు ఉపన్యసిస్తూ, ఆంధ్ర దేశానికి ప్రత్యేక పోస్టల్ సర్కిల్ అవసరాన్ని వివరించారు. "మన దేశంలో 36 వేలకు పైగా పోస్టాఫీసులున్నవి. వాటిలో ఆంధ్ర తెలంగాణా ప్రాంతంలో 13 వేలు అంటే 3 వ వంతున్నయి. అయినా ఇంతవరకూ, మనకు రాష్ట్రం లేనట్టుగానే, ప్రత్యేక పోస్టల్ సర్కిల్ కూడా లేదు. ఇందువల్ల పోస్టలు కార్యాలయంలోనూ ఉద్యోగుల సెలెక్షన్ విషయంలోనూ చాలా అన్యాయం జరుగుతున్నది. మొన్న సెలెక్టు అయిన 144 మందిలోను 3 గురుమాత్రమే. ఈ అన్యాయాలు పోవాలంటే మనకు ప్రత్యేక పోస్టల్ సర్కిల్ అవసరం అని అధ్యక్షులన్నారు.

సెకమిషన్ సిఫార్సుల మేరకు జీతాలు పెంచనందుకు, గాడిల్ కమిటీ సిఫార్సు ప్రకారం కరువుభత్యాన్ని సగం జీతంలో కలిపి వేయనందుకు ప్రభుత్వాన్ని విమర్శించారు. చిన్న పెద్ద ఉద్యోగాలలో విపరీతంగా ఉన్న వ్యత్యాసాన్ని తొలగించాలని అన్నారు.

"లక్ష 90 వేల పోస్టల్ ఉద్యోగాలలోనూ, 50 వేలమంది తాత్కాలిక సిబ్బంది ఉన్నారు. వీరిని ఎక్స్‌ట్రాలు అంటారు. వీరికి మామూలు వేతనం 20 రూ. లు. పట్టణాలలో అయితే 25 రూ. లు. ఇతర శాఖలలో గుమాస్తాలకున్న సౌకర్యాలు వీరికి లేవు. పైగా ఉద్యోగాలు తాత్కాలికము. కనీసం ఉద్యోగాలనైనా ఖాయపరచాలి. పనికి తగినంత సిబ్బందిని పెంచాలి. 1950-51 బడ్జెటు ప్రకారం, తంతితపాలా శాఖ రాబడి 36 కోట్ల రూ. లు ఖర్చు 34 కోట్ల రూ. లు మిగులు 2 కోట్ల రూ. లు ప్రభుత్వానికి మిగులుతుంది. ఇదిగాక యీ శాఖ నిజర్వునిధిగా 14½ కోట్ల రూ. లు ఉన్నది. పోస్టల్ సిబ్బంది శ్రేయస్సును సౌకర్యాలను దృష్టిలో పెట్టుకోవడమేగాక, వ్యాపారదృష్టితో చేయీ శాఖను నిర్వహించడంవల్లనే పోస్టల్ సిబ్బంది యిబ్బందులకు గురి కావలసివస్తున్నది"అని విమర్శించారు.

పశ్చిమగోదావరిజిల్లా తంతితపాలా పనివారల సంఘ అధ్యక్షుడు సోమంచి లింగయ్యగారు ప్రసంగిస్తూ, తంతితపాలా పనివారలకు ఎక్కువ విశ్రాంతి ఉండవలెనని అన్నారు. ఆంధ్రరాష్ట్రంతోపాటు ఆంధ్ర పోస్టల్ సర్కిలు కూడా విధిగా యేర్పడుతుందని ఆశాభావం వెల్లడించారు.

ఆంధ్ర పోస్టల్ సర్కిల్ ఏర్పరచాలని గాడ్గిల్ కమిటీ రిపోర్టును ప్రకటించాలని ఎక్స్‌ట్రా కమిటీ సిఫార్సులను వేతనమిషన్ సూచనలను అమలు పరచాలని, కొందరు తీర్మానాలను, స్థానిక శాఖల్లో జరిగిన ప్రతినిధుల సభ సేకరంలో ఆమోదించారు.

రైల్వే మెకానికల్ లోకోషెడ్ ఉద్యోగుల మహాసభ వాయిదా

రాజమండ్రి, మార్చి 2: రైల్వే మెకానికల్ అండ్ లోకోషెడ్డు ఉద్యోగుల మహాసభలు యిక్కడ ఈనెల 7-8 తేదీలలో జరుగవలసి యున్నది. కొని [illegible] ప్రతినిధులు [illegible] ఈ నెల 21, 22 తేదీలకు వాయిదా వేసినట్లు, ఎమ్. ఎస్. ఎమ్. రైల్వే ఉద్యోగుల సంఘ రాజమండ్రి శాఖ కార్యదర్శి శ్రీ కె. నారాయణమూర్తిగారు తెలుపుతున్నారు. [illegible] (స్వ. వి.)

గుంటూరులో నీటి సరఫరా స్థితి

గవర్నరుకు నివేదిక సమర్పించుటకు కౌన్సిల్ నిర్ణయం

గుంటూరు, మార్చి 3: స్థానిక పురపాలక అవసర సమావేశము నిన్న సాయంకాలము పురపాలక సంఘ భవనంలో ఛైర్మను శ్రీ చేబ్రోలు హనుమయ్యగారి అధ్యక్షతన సమావేశమైనది.

మద్రాసు గవర్నరు గారికి సన్మాన పత్రం సమర్పించుటకును, గుంటూరు పట్టణ నీటి విషయం ఒక నివేదిక సమర్పించుటకు ఏకగ్రీవంగా తీర్మానించారు.

మద్రాసు ప్రభుత్వ స్థానిక వ్యవహారాల శాఖామాత్యులు శ్రీ యన్. శంకరరెడ్డిగారికి పురపాలక సంఘము తరఫున సన్మాన పత్రము సమర్పించుటకు, వారిచ్చేయు సందర్భమున వారిచే పాత గుంటూరులో 'శ్రీ లక్ష్మయ్య పంతులు పార్కు'ను ప్రారంభోత్సవము చేయించుటకు, ఆ పార్కులో ఒక రేడియో సెట్టు, ఒక బ్లూ లైటును ఏర్పాటు చేయుటకు శ్రీయుత జి. వి. పున్నయ్యశాస్త్రి, టి. నాగభూషణం గారలు ప్రవేశపెట్టిన తీర్మానం ఆమోదింపబడింది.

మద్రాసులో జరుగు అఖిల భారత స్థానిక సంస్థల సమావేశానికి గుంటూరు పురపాలక సంఘ ప్రతినిధిగా శ్రీ తూమాటి సురేంద్ర, మోహన్ గాంధి చౌదరి గారిని ఎన్నుకొన్నారు. స్వ.వి.

సివిల్ సప్లయిస్ లారీల ద్వారా నీటిసరఫరా

ఖర్చు ప్రభుత్వమే భరించాలని కౌన్సిల్ విజ్ఞప్తి

గుంటూరు, మార్చి 3: ఈ పట్టణంలో సివిల్ సప్లైస్ శాఖవారి లారీల ద్వారా నీరుసరఫరా చేసినందుకు 1952 డిసెంబరు వరకు అయిన ఖర్చు 18604-14-0 కట్టవలసిందిగా 5-2-53న గుంటూరుజిల్లా కలెక్టరువారు పంపిన లేఖనుగురించి, పురపాలక సంఘం వారు నిన్న సాయంకాలం అత్యవసర సమావేశంలో దీర్ఘంగాచర్చించి, ఈ ఖర్చును పురపాలకసంఘం భరించలేదని ప్రభుత్వంవారే భరించవలెనని కోరుతూ తీర్మానంచేశారు. కలెక్టరు గారిని స్వయంగా కలుసుకొని యీ విషయం యావత్తుచర్చించుటకు శ్రీ. తిరుపతయ్య, కె. వి. రెడ్డి, టి. ఎస్. ఎస్. గాంధిచౌదరిగార్లను నియమించారు.

సివిల్ సప్లైస్ లారీలను మార్చి 15-వ తేదీతో నిలిపివేయకుండా ఏప్రిల్ 30 తేదీవరకూ ఈ లారీలద్వారా నీటి పంపకం నిర్వహించవలసిందిగా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ తీర్మానంచేశారు.

సివిల్ సప్లైస్ లారీలు నీరుసరఫరా చేసినందుకు అయినఖర్చు 18604 రు ల చిల్లర కట్టవలసిందిగా కలెక్టరుగారు పంపిన లేఖపై చర్చసందర్భంలో పలువురు సభ్యులు నీటిసరఫరా విధానం సక్రమంగా లేదని, పట్టణ ప్రజలకు ఉపకరించుటలేదని విమర్శించారు. కమీషనర్ అంకన్న గారు ఇదివరలో వరదబాధిత సహాయసంఘ నిధినుండి గుంటూరులో నీటిపంపకమునకు అగు ఖర్చుక్రింద 10 వేల రూ. లు పురపాలక సంఘమునకు ఇచ్చిఉండిరని, అవసరమైతే మరొక 10 వేల రూ. లు ఇచ్చుటకు సమ్మతిస్తూ, సదరు సంఘంవారు తీర్మానించి యుండిరని కొని రెండవసారి 10 వేల రూ. లు రాలేదని చెప్పారు. గత సంవత్సరం గుంటూరుపురపాలకసంఘం పట్టణంలో నీటిసరఫరా నిమిత్తం 18604-14-0 ఖర్చు పెట్టినట్లు అని అందువల్ల నీటి సంపకమునకు యింకేమాత్రము ఖర్చు పెట్టగల తాహతు లేదని, కాబట్టి ప్రభుత్వము వారే యీ ఖర్చును భరించవలసిందిగా కోరియుంటిమని కమీషనర్ గారు తెలియజేశారు. అంతట పైన ఏకగ్రీవనిర్ణయంగా పురపాలకసంఘం వారు తీర్మానంచేశారు. స్వ. వి.

ముత్యాలంపాడులో అగ్నిప్రమాదం

42 పాకల దహనం

విజయవాడ, మార్చి 4: ఈ జిల్లాలోని ముత్యాలంపాడు గ్రామంలో, మొన్న అగ్నిప్రమాదం వల్ల, సుమారు 15 పూరిండ్లు, 27 పశువుల కొట్టాలు తగులబడిపోయినవి. సుమారు 27 వేల రూ. ల ఆస్తి నష్టమైనట్లు అంచనా. విజయవాడనుంచి రెండు అగ్నిమాపకయంత్రాలు వెళ్ళి మంటలు ఆర్పారు. (పి. టి. ఐ.)

ఆంధ్ర రాష్ట్ర హిందీ మహాసభ

గవర్నరు శ్రీప్రకాశ ప్రారంభోత్సవం

గుంటూరు, మార్చి 3: మద్రాసు గవర్నరు శ్రీప్రకాశ గారు యీనెల 17, 18, 19 తేదీలలో యీ పట్టణమునకు విచ్చేయు సందర్భంలో ఆంధ్రరాష్ట్ర హిందీ మహాసభకు ప్రారంభోత్సవం జరుపుటకు అంగీకరించినట్లు ఆహ్వాన సంఘ ఉపాధ్యక్షులు శ్రీ సుళ్లపల్లి వెంకట పున్నయ్యశాస్త్రి గారు నిన్న సాయంకాలం ఆంధ్ర పత్రిక విలేఖరికి తెలియజేశారు.

మహాసభ పట్టాభి పురంలో జయప్రదంగా జరుపుటకు నిశ్చయించామని ఏర్పాట్లకు ప్రయత్నములు అప్పుడే ప్రారంభింపబడినవని కూడ శ్రీ శాస్త్రి గారు తెలియజేశారు.

శ్రీ గవర్నరు గారు తమ పర్యటనలో అమరావతి, నాగార్జున కొండలకు పోయి అచ్చటి శిల్ప సంపదను దర్శిస్తారు.

వారి రాక సందర్భంలో పట్టణంలో వివిధ ప్రజాహిత సంస్థలవారు తమ కార్యక్రమము ఏర్పాటు చేయుటకు సన్నాహాలు చేస్తున్నారు.

వైజ్ఞానిక ఉత్సవాలు

గవర్నరు గారిచే ప్రారంభోత్సవం

రాజమండ్రి, మార్చి 2: మద్రాసు గవర్నరు శ్రీ శ్రీప్రకాశగారు - రాజమండ్రి కమర్షియల్ మ్యూజియం (గాంధీ కుటీరం)లో ఈనెల 20 తేదీ మొదలు నెలాఖరు వరకు జరుగబోవు, ఆంధ్రదేశ వైజ్ఞానిక వేడుకల ప్రారంభోత్సవము ఈనెల 20 తేదీన జరుపుటకు అంగీకరించినట్లు ప్రధాన కార్యదర్శి శ్రీ దేవత రామమోహనరావు గారు తెలుపుతున్నారు.

ఆంధ్రుల ఐక్యతను సంఘటితపరిచేందుకు ఈ వేడుకలు ఏర్పాటు చేయబడినాయి! వ్యాసపూజ- వేదపారాయణలతో ప్రారంభమై 20, 21, 22 తేదీలలో తెలుగుభాషవిూద సంస్కృతి భాషా ప్రాబల్యమూ- ఈ రెండు భాషలకూ గల సన్నిహితత్వమును గురించి సభలు జరుగును. 23-24 తేదీలలో మన ఆధ్యాత్మిక వారసత్వమూ శ్రీరామ నవమి గురించీ 25-26 తేదీలలో గ్రామాల - పట్టణాల అభ్యుదయ విషయమూ చర్చలు జరుగును. 27-28 తేదీలలో ప్రత్యేక చారిత్రక ఘట్టములు 29-30 తేదీలలో లలితకళలు (గాన-నాట్య నాటక-చిత్రరచన) ప్రదర్శనలు జరుగును. చాలమంది పండితులనూ-విద్యావంతులనూ-ప్రముఖులనూ ఈ సమావేశములకాహ్వానించారు. (స్వ. వి.)

ముక్త్యాల గ్రామంలో బౌద్ధస్తూపం

విజయవాడ, మార్చి 4: క్రీస్తుపూర్వం 3 వ శతాబ్దానికి చెందినదిగా భావింపబడుచున్న, బౌద్ధస్తూప మొకటి కృష్ణాజిల్లా నందిగామ తాలూకా ముక్త్యాల గ్రామంలో బయట పడింది. పురావస్తుశాఖ ఆంధ్రసర్కిల్ ఉద్యోగులు త్రవ్వి వెలికితీశారు. ఈ స్థూపం శిల్పకళ, అమరావతి శిల్పం పోలి ఉన్నదట.

ముక్త్యాల జమీందారీ ప్రాంతంలో అతిపురాతనమైన అనేక కట్టడాలు వస్తుసంపద బయటపడినదట. నీట మునిగిపోయిన, ఆంధ్రనాగరికతకు చెందిన అపూర్వ విషయాలు తెలియగలవని భావిస్తున్నారు. పురావస్తుశాఖోద్యోగులు నీటి చారిత్రక కాలాన్ని నిర్ణయించడానికి, ఈ ప్రాంతంలో త్వరలోనే పరిశోధన ప్రారంభించనున్నట్లు తెలుస్తున్నది.

ఆంధ్రదేశ గ్రంథాలయసంఘం

విజయవాడ, మార్చి 3: ఆంధ్రదేశ గ్రంథాలయసంఘపాలకవర్గ సమావేశం, ఈ నెల 8 వ తేదీ సాయంత్రం పటమటలంకలోని శ్రీ సర్వోత్తమ భవనంలో జరుగునని కార్యదర్శి పాతూరి నాగభూషణంగారు తెలుపుతున్నారు.

పాలకవర్గంలోని ఖాళీలను భర్తీ చేయుట, 29 వ ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభ యేర్పాటు, వైజ్ఞానిక వసంతోత్సవాలు గ్రంథాలయ శిక్షణ తరగతులు, గ్రంథాలయ సర్వస్వము నిర్వహణ యిత్యాది విషయాలు చర్చించబడును.

లంచగొండి ఉద్యోగులకు శిక్షలు

మదరాసు, మార్చి 4: 1952 అక్టోబరునెలలో పరిశ్రమ, వాణిజ్య శాఖకు చెందిన ఒక అసిస్టెంటు డైరెక్టరు, ఒక మానేజర్ డిప్యూటీ సూపర్నెంటు, ఇనస్పెక్టరు, న్యాయశాఖకు చెందిన ఒక ఆఫీసియేటింగు జడ్జీని నిర్బంధంగా రిటైరు చేయబడ్డారు. ఒక తహసీల్దారు సస్పెండు చేయబడ్డారు, పోలీసు శాఖకు చెందిన ఒక హెడ్ కానిస్టేబుల్, ముగ్గురు కానిస్టేబుల్సు, సివిలుసప్లయి శాఖకు చెందిన ఇద్దరు బంట్రోతులు సస్పెండు చేయబడ్డారు. ఒక ప్రాసిక్యూటింగు [illegible], మరొక [illegible] గుమాస్తా [illegible] లంచగొండులకు తేలికపాటి శిక్షలు విధింపబడినవి.

నర్సాపురం తా॥ వ్యవసాయ పశుప్రదర్శనం

నరసాపురం, మార్చి 1: ఈ తాలూకా వ్యవసాయ, పశుప్రదర్శనం ఫిబ్రవరి 28 వ తేదీన సబ్ కలెక్టరు ఆఫీసు ఆవరణయందు జరుపబడినది. సబ్ కలెక్టరు శ్రీ ఎస్. బాబురావు గారు ప్రదర్శన ప్రారంభోత్సవము చేశారు. ప్రదర్శనమునందు వ్యవసాయదారులు ప్రభుత్వ వ్యవసాయశాఖవారు, స్థానిక కర్షకాల వ్యవసాయదారులు, వేడంగి, జి. వి. ఆర్. దత్తుగారు, (పుష్పజాతి సంపదలు) యిక్కడ కోళ్లపెంపకపు ఫారమువారు పాల్గొన్నారు. వివిధజాతుల పశువులు, కోళ్లు వ్యవసాయ పరికరములు వివిధ ఫలపుష్పములు ప్రదర్శింపబడినవి. సాయంకాలము కలెక్టరుగారి అధ్యక్షతను జరిగిన సభలో పెటర్నరీ డాక్టరు వి. సుబ్బరామయ్య ప. గో. జిల్లా వ్యవసాయ శాఖాధికారి, డి. హనుమంతరావు, డాక్టరు చలపతిరావు, టి. పేరరాజు గారలు పశుసంపద, వ్యవసాయాభివృద్ధినిగురించి ఉపన్యసించారు. అనంతరం ప్రదర్శనలో పాల్గొనిన వారికి కలెక్టరుగారి సతీమణిచే తరగతివారీగా యీ దిగువ రైతులకు బహుమతులు, యోగ్యతాపత్రములు బహూకరింపబడినవి.

ఆవులు:-ఆరాధ్యుల సుబ్బారావు, రాలిచెట్టి సావిత్రమ్మ, ఎస్. సోమసుందరం. వి. కామయ్య గారలు.

ఆవుజాతికోడెదూడలు:-కె. గున్నేశ్వరరావు, ఓ. వెంకటస్వామినాయుడు, కె. సుబ్బారాయుడు, అధికారి ముత్యాలు గారలు.

ఆవుజాతి పెయ్యదూడలు:-ఎస్. సోమసుందరం, ఎస్. త్యాగరాజు గారలు.

గేదెలు:-పల్ల కృష్ణమూర్తి, కె. మల్లన్న, తాడిగోసులు గారలు.

ఎద్దులు:-వడ్డి చిన వెంకటస్వామి నాయుడు, ఎస్. రాజగోపాల్, కె. సుబ్బారాయుడు, పులిపాక చింతామణి గారలు.

గేదెజాతి ఎద్దులు:-వడ్డి వెంకటస్వామినాయుడు, మున్నె సత్యనారాయణగారలు.

దిట్టపంబోతులు:-తోయి పత్యనారాయణ, వైట్ల వీరాస్వామి (నరసపూర్ పంచాయితీబోర్డు) గారలు.

గేదెజాతి గున్న దూడలు:-పొలంకి జయరామ్ గారు.

గేదెజాతి పెయ్య దూడలు:-ఎమ్. వి. శర్మ, ఎస్. సోమసుందరం, వి. విశ్వేశ్వరరావు గారలు.

గున్నపోతులు:-గుళ్ళెల నారాయణస్వామి గారు.

వివిధరకముల కోళ్లు:-టి. ప్రకాశరావు, ఎస్. త్యాగరాజు, టి. ఎస్. కృపాదానం, ఓదూరి వెంకటస్వామి, కె. వెంకటసుబ్బయ్య, వస్వుల వెంకటేశ్వర్రావు, ఎమ్. వీరయ్య, కూరాకు వీరభద్రుడు గారలు.

తేనెటీగ పెంపకం:-జి. వి. ఆర్. దత్తు గారు.

పెటర్నరీశాఖ, ప్రభుత్వ వ్యవసాయశాఖ, కర్షకాల వ్యవసాయశాఖలవారికిన్నీ పలురకముల ఫల, పుష్ప కాయగూరను తెచ్చినవారికిన్నీ బహుమానము లివ్వబడినవి. (స్వ వి)

మదరాసు, మార్చి 4: విజయవాడ ప్రిన్సిపల్ సబ్ జడ్జిగ వుంటున్న శ్రీ వి. సత్యనారాయణగారిని జెల్లూరులో ఉన్నతర అర్కాటు-చెంగల్పట్ జిల్లా మేజిస్ట్రేటుగా నియమించారు.

శ్రీ రామవర్మను కోయంబత్తూరు నుండి శ్రీ యస్. డి. కృపారావు వి. వి. ఎస్. స్థానే బళ్లారిజిల్లా జడ్జిగ నియమించారు.

శెలవు అనంతరం శ్రీ పి. కృష్ణయ్యనాయుడును రిజర్వు డిపార్టుమెంటు యాక్టింగ్ అడిషనల్ సెక్రటరీగ నియమించారు.

ప్ర క ట న

మెస్సర్సు. సద్గుణ కమర్షియల్ కార్పొరేషన్ యన్. టి. 42 కాశీశ్వరరావు మార్కెట్టు, విజయవాడ - 1, వారిని దిగువ జిల్లాలకు మా "జెటర్ (ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లకు" డిస్ట్రిబ్యూటర్లుగా నియమించితిమని ప్రకటింప సంతసించుచున్నాము.

విశాఖపట్నం, కృష్ణ, గుంటూరు, నెల్లూరు, తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, కడప, కర్నూలు.

వివరాలకు, రిపేర్లకు వారిని కలుసుకోనండి.

J. N. MARSHALL & Co.,
Savoy Chambers, 5, Wallace Street,
Bombay-1.
Telegrams: "ELEKTRON" Telephone: 30875-76.

దక్షిణాదిన క్షామ నివారణ చర్యలు

రామమూర్తి కమిటీ నివేదికపై ప్రభుత్వ పరిశీలన


న్యూఢిల్లీ, మార్చి 3 : 'బి' తరగతి రాష్ట్రాల్లో రాజప్రముఖ్ పదవిని రద్దుచేసే సూచనం ప్రభుత్వం వారి ఎదుట లేదని పార్లమెంట్ లో ఒక ప్రశ్నకు సమాధానంగా డా॥ కట్జూ తెలిపారు.

క్షామనివారణకు రామమూర్తి కమిటీల సలహాలు

దక్షిణాది క్షామపరిస్థితుల విషయమై రామమూర్తి కమిటీచేసిన సూచనలు ప్రభుత్వ పరిశీలనలో వున్నవని, కాలక్రమేణ సభవారికి వాటిని నివేదించడమవుతుందని ఆర్థికశాఖమంత్రి శ్రీ దేశ్ ముఖ్ మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు.

కృత్రిమవర్ష పరిశోధన

ఢిల్లీలో 'వాన పరిశోధన సంస్థను ...



కలంగి హైస్కూలు స్వర్ణసుందిర నిర్మాణం. ఎండకన్నె రుగని విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు కమ్యూనిటీ ప్రాజెక్టు పద్ధతులమీద కార్మికులంగా పనిచేస్తున్నారు. భవన నిర్మాణ కారకులైన తిరుపతిరాజు, ప్రధానోపాధ్యాయులు వెంకటరామయ్య, డా॥ సూరపరాజు గార్లను, ఇంకా ఇతరులను ఇందులో చూడవచ్చు.

శ్రీకాకుళంజిల్లా ప్రజా సోషలిస్టుపార్టీ

ఆడ్ హాక్ కమిటీ నిర్మాణం

విశాఖపట్టణం, మార్చి 4: శ్రీకాకుళంజిల్లా ప్రజాసోషలిస్టుపార్టీ ఆడ్ హాక్ కమిటీ, యీ దిగువ సభ్యులతో యేర్పాటు చేయబడినట్లు ఆంధ్ర ప్రజాసోషలిస్టుపార్టీ ఛైర్మన్ తెన్నేటి విశ్వనాథంగారు తెలుపుతున్నారు. పి. సీతారామయ్య ఎం. ఎల్. సి. (అధ్యక్షుడు) ఎస్. వి. ఎస్. ఎల్. సాంబశివరావు (కార్యదర్శి) సభ్యులు, యం. వి. రామమూర్తి, ఎల్. ప్రకాశరావు, ఆర్. రామయ్య, కృష్ణచంద్రమిశ్రా, యం. నరసింహప్పడు, ఎల్. శ్రీ రాములు నాయుడు, వి. సత్యనారాయణ, డి. కృష్ణమూర్తిరాజు, సి. రామారావు, ఎ. గంగయ్య గారులు.

గీతపనివారలకు జీవనోపాధి

విమానాలునడపడంలో కాలేజి విద్యార్థులకు శిక్షణ సదుపాయం

— మద్రాసు ప్రభుత్వ నిర్ణయం

మదరాసు, మార్చి 4: యువకులలో విమానాలు నడిపే ఉత్సాహాన్ని కలిగించే నిమిత్తం, మదరాసు ప్రభుత్వం రాష్ట్రంలోని కాలేజీ విద్యార్థులకు తక్కువరేటుకు శిక్షణావకాశములు కల్పిస్తూ ఉత్తర్వు చేసింది. 28 ఏళ్లలోపు వారికి గంటకు రు. 25 లకుబదులు రు. 10 లు ఛార్జిచేస్తారు.

ఈ సౌకర్యం రాష్ట్రంలోని అందరు కాలేజీ విద్యార్థులు ఏ తరగతి పైలెట్ లైసెన్సుకు శిక్షణ పొందడానికి ఈ తగ్గింపురేట్లు వర్తిస్తాయి. అంటే ఈ తగ్గింపు ననుసరించి ఏ తరగతి లైసెన్సు సైతటుగ శిక్షణ పొందుటకు సెలకు రు 850 లకు బదులు రు. 350 లు అవుతుంది. మదరాసు ఫ్లయింగ్ క్లబ్ లిమిటెడ్, సివిల్ విమానాశ్రయం, మద్రాసు 27 గౌరవ కార్యదర్శికి వ్రాసిన ఇంకా వివరాలు తెలియగలవు.

స్వభాషను ప్రేమించడం నేర్చుకోండి

విద్యార్థులకు శ్రీ కామేశ్వరరావుగారి హితవు

మండపేట, మార్చి 2: దేశానికి ...

"మానవ జీవితంలో హాస్యరసమంత ప్రధానరసం వేరొకటి కనిపించదు. హృదయవికాసం కలిగించేది సంసార జీవితంలోని కష్టాన్ని మరిపించేది హాస్యరసమే. జీవితం హాయిగా గడపడానికి హాస్యరసం వినియోగపడుతుంది. ఆధునిక సాహిత్యవేత్తలు హాస్యరసానికి తగిన ప్రాముఖ్యమిచ్చి ...

జీవితాన్ని వికసింపచేసేది హాస్యరసం

శ్రీ మునిమాణిక్యం నరసింహారావుగారి ప్రసంగం

శాసనసభల్లో మాట్లాడే భాష

కామన్వెల్త్ సీకరు అభిప్రాయం

రాష్ట్ర వార్తలు

రాజమండ్రి

ఆంధ్రదేశ గీతపనివారల కాంగ్రెసు కార్యవర్గ సమావేశము మార్చి 3 వ తేదీ మధ్యాహ్నము శ్రీ కాసాని అప్పారావుగారి అధ్యక్షతను సంఘ కార్యాలయములో సమావేశమైనది. నీరా అంగడుల అనుమతిపొందు సందర్భములో చర్చలు జరిగినట్లు తెలియుచున్నది. (స్వ. వి)

కీ. శే. తపస్వి వెంచుపున్న ... శ్రేష్ఠిగారు పరమపదించిన ... దశరోజు సందర్భములో మార్చి 2 వ తేదీన వారికుటుంబమువారు బీదలకు అన్నదానము చేశారు. 150 మంది భిక్షుకులకు దుప్పట్లను పంచిపెట్టారు. గౌతమీ జీవకారుణ్య సంఘముద్వారా మరొక 30 మంది అనాధలకూ 9 మంది రోగులకూ కూడ దుప్పట్లు యిచ్చారు.

జీలకర్రగూడెం

... అధ్యక్షులచే బహుమతులొసంగబడినవి. అధ్యక్షులు తమ యుపన్యాసములో పాఠశాలా పురోభివృద్ధికై ప్రజలుసహకారమొనర్చిన, పాఠశాలకు సైన్సు నుండి యిదివరకు ధనమును నొచ్చించి ... భవనమును నిర్మించుటకుతగు చర్యదీసికొందుమని, స్వల్పమైన విలువ గలరేడియో సెట్టును ప్రజలు చందా రూపమున భరించుకొనవలసిదని చెప్పారు. విద్యార్థులసంఖ్య నభివృద్ధిరొనర్చుటకు బీద విద్యార్థినిధి నొకదాని నేర్పరచి వారి జీతములు, పుస్తకములకై వినియోగింపవలయునని సలహాయిచ్చారు. పురప్రముఖులను పెండెకంటి వెంకట సుబ్బయ్యగారు, తాటాకొ ... దాసు రామదాసు గారుపన్యసించిరి. తరువాత విద్యార్థులు చిత్రవేషధారణము, వివిధ నాటకములను ప్రదర్శించిరి. శ్రీ వి. సీతారామాచార్యులగారి యభివందనములతో రాత్రి 9 గం. లకు సభముగిసెను. విద్యార్థులచే రాత్రి 11 గంటలకు ... నాటకము ప్రదర్శింపబడినది.

అంబాజీపేట

భీమవరం

భద్రాచలం

పొన్నూరు

పంజాముల

కొవ్వూరు

ఉద్యోగ వార్తలు

టెండరు నోటీసు

గుంటూరుజిల్లా, తెనాలితాలూకా, మూల్పూరు గ్రామములో వెంచేసి యున్న శ్రీ అగస్త్యేశ్వరస్వామివారి దేవాలయ విమాన గోపురములకు, ప్రహారి గోడలకు సున్నపు పనివగైరా మరమ్మతులకుగాను రు. 2,674/-లకు ఎస్టిమేటు చేయబడినది. పైన ఉదహరించిన పనులు పూర్తి చేయుటకుగాను సీల్డు టెండర్లు పంపదలచుకొనిన వారు 15-3-1953-వ తేదీ సాయంత్రము 5 గంటలలోపుగా మేనేజింగు ట్రస్టీగారికి పంపవలెను. డిపాజిట్టు క్రింద రు. 150/-లు ప్రతి టెండరు దారు టెండరుతో పాటు మేనేజింగు ట్రస్టీగారికి అందులాగున పంపవలెను. ఎస్టిమేటు వగైరా యావత్తు వివరములు మేనేజింగు ట్రస్టీగారి నుంచి తెలుసుకొనవచ్చును.

మూనూరు వెంకటరమణరావు,
2-3-53. మేనేజింగు ట్రస్టీ.

విశాఖపట్నం అడిషనల్ సబ్ కోర్టు.
O. S. 11/1947. I. A. 16/1953.
వాది: (పిటిషనరు)
అడ్డూరి సత్యనారాయణ.
ప్రతివాదులు: (రెస్పాండెంట్లు)
1. కొలుకులూరి రామభద్రరాజు పురప్ప బోగులురాజు.
2 యీ సూర్యనారాయణరాజు పురప్ప కన్నంరాజు.
3 యీ అప్పలరాజు.
4 యీ అప్పలరాజు(వు) బైరాగిరాజు
5 యీ నరసింహరాజు (died no
6 యీ కన్నంరాజు. [L Rs.)

[illegible]

రేడియో

శనివారం, మార్చి 7 వ తేదీ


[illegible]

ఇండియా పాకిస్తాన్ ప్యాస్‌పోర్టు ఒప్పందం

[illegible]



మార్చి 4 న మద్రాసులో జరిగిన 2 వ టేబుల్ టెన్నిస్ టెస్టులో గెలిచిన హాంకాంగ్ ప్రతినిధులు సీసూమా మాజీ హాంకాంగ్ ఛాంపియన్ చంగ్‌చిన్‌సింగ్.



2-వ టేబుల్ టెన్నిస్ టెస్టులో హాంకాంగ్‌తో పోటీచేసిన భారతప్రతినిధులు ఎడమనుంచి కుడికి జాతీయ ఛాంపియన్ కె. జయంత్, మాజీ ఛాంపియన్ టి. తిరువెంగడం



ప్రస్తుతం ఇండియాలో పర్యటిస్తున్న ఆసియా టేబుల్ టెన్నిస్ ఛాంపియన్ సీసూమా ప్రపంచ ఛాంపియన్లయిన జపాన్ ప్రతినిధులను ఓడించి ఆసియా ఛాంపియన్ కాగలిగిన ఇతడి ఆటలో ప్రత్యేక విశిష్టత అతడు బ్యాటును పట్టుకునే పద్ధతి. దీనిని పెన్‌హోల్డర్ గ్రిప్ అని అంటారు.

క్రీడారంగం:

2-వ టేబుల్ టెన్నిస్ టెస్టులో ఇండియాపై హాంకాంగ్ విజయం

హాంకాంగ్ ప్రతినిధుల దూకుడు: భారతప్రతినిధుల 'మెతక' ఆట

మద్రాసు, మార్చి 3: నేటి సాయంత్రం సెంట్ మేరీస్ హాలులో జరిగిన ఇండియా - హాంకాంగ్ రెండవ టేబుల్ టెన్నిస్ టెస్ట్ పోటీలో హాంకాంగ్ ఘనవిజయాన్ని సాధించింది. అసలు నిన్నటి ఎగ్జిబిషన్ ఆటలో ఫలితం ఈవిధంగా ఉండబోగడం నిలవలేక పోవటం, ఎంతసేపటికీ ఇదే వరసలో ఆటసాగింది. తిరువెంగడం కనీసం ధాటీగా కొట్టటానికి ప్రయత్నించిఉన్నా ఆట ముచ్చటగా ఉండేది. అట్లా నాలుగైదుసార్లు అతడు చేసిన ప్రయత్నాలు ఫలించినవి కూడా.

[illegible]

లో జరుగుతున్న మద్రాసు రాష్ట్ర టెన్నిస్ చాంపియన్‌షిప్ పోటీలలో నేటి ఆటల ఫలితాలు ఈ విధంగా ఉన్నవి.

సింగిల్స్ - డి. వి. రెడ్డి ఆర్. నరసింహన్‌నూ, పి. రామకృష్ణన్ డి. బాంక్స్‌నూ ఓడించగా, సి. ఎస్. మాథ్యూస్‌కు కృష్ణారెడ్డి వాకోవర్ ఇచ్చారు.

డబుల్స్ - ఎం. ఎస్. అప్పారావు, రామిరెడ్డి టి. వి. రెడ్డి, ఇవాన్స్‌లనూ; శేషాద్రి, వి. రంగనాథన్‌లు సుదర్శన్ అండ్ పార్ట్‌నర్‌నూ; పి. రామచంద్రరావు, పి. రామకృష్ణన్‌లు టి. బి. బాలగోపాల్, ప్రసాదరావులను ఓడించారు.

మిక్స్‌డ్ డబుల్స్ - ఎస్. సల్లీకన్నుస, పెస్ హారిస్‌లకు ఉదయకుమార్ అండ్ పార్ట్‌నర్ మీద వాకోవర్ లభించింది.

సింహళ టెన్నిస్ క్వార్టర్ ఫైనల్స్‌కు నరేశ్‌కుమార్

కొలంబో, మార్చి 4: ఇండియా టెన్నిస్ ప్రముఖుడు నరేశ్‌కుమార్ నేడు సింహళ టెన్నిస్ చాంపియన్‌షిప్ టూర్నమెంటు క్వార్టర్ ఫైనల్సులో ప్రవేశించారు. పాకిస్తాన్ చాంపియన్ ఇఫ్తికార్ అహమద్, ఆస్ట్రేలియా ప్రతినిధి (క్వీన్సులాండ్ రాష్ట్రఛాంపియన్) జాక్ ఆర్కిన్‌స్టాల్ కూడా క్వార్టర్ ఫైనల్సుకు వచ్చారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల క్రికెట్

న్యూఢిల్లీ, మార్చి 4: కేంద్ర ప్రభుత్వ వాణిజ్య పరిశ్రమలశాఖ జట్టుకూ, బ్రాడ్‌కాస్టింగ్ శాఖ జట్టుకూ నిన్న ఇక్కడ క్రికెట్ పోటీ జరిగింది. బ్రాడ్‌కాస్టింగ్ శాఖజట్టు [illegible]

మద్రాసు చదరంగం

[illegible]

మహారాష్ట్ర టెన్నిస్

[illegible]

అనంతపురం వయోజన విద్యా కేంద్రం

150 మంది యువకులకు బోధనాపద్ధతులలో శిక్షణ

అనంతపురం, మార్చి 1: వయోజన విద్యాప్రచారంలో విద్యార్థులకు శిక్షణనిచ్చే నిమిత్తము, ఆంధ్రప్రాంతమునకు నియమింపబడిన పి. సత్యనారాయణగారు గతవారము గోజులు తరగతులు ఏర్పాటు చేసి అనేకమంది విద్యార్థులకు శిక్షణనిచ్చారు. వయోజనులకు విద్యాప్రబోధమెట్లు జరుపవలెనో తెలియపరచిరి. సుమారు 150 మంది విద్యార్థులిందు శిక్షణపొందిరి.

కడపటిరోజున శ్రీ పి. రామాచార్యులగారి అధ్యక్షతన జరిగిన సభలో జిల్లాకలెక్టరు షేకుఅహమ్మదు గారు అంత్యోపన్యాసమొసగి శిక్షణపొందిన విద్యార్థులకు యోగ్యతాపత్రములిచ్చిరి.

గ్రామీణులలో విద్యాశక్తి, తెలివి అణగియున్నదని దానిని రగిలించి ప్రజ్వలింపు విధానమవసరమనీ అధ్యక్షులన్నారు.

వయోజన విద్యాప్రచారమున ప్రజలను అక్షరజ్ఞులనుగా చేయుటతో తృప్తిపడక వారికి విషయజ్ఞానము, వృత్తివిద్యలలో ఆసక్తి కలిగించుటవసరమనీ, పురుషులలోగాక, స్త్రీలలో గూడ ఈప్రచారము తీవ్రముగా సాగవలెననీ జనాబ్ అహ్మద్ గారుద్బోధించారు.

పురజనులు విద్యార్థులు శ్రద్ధవహించి కార్యక్రమము జయప్రదమొనర్చినందుకు హార్థికముతో డి సోదరులకు విద్యావ్యాప్తిచేయుటకు పాటుపడవలెనని కోరుతూ శ్రీ సత్య [illegible]

ఎస్టేట్ అధికారుల చర్య

[illegible]

'పంచవర్ష ప్రణాళిక నిర్వహణ బాధ్యతను కేంద్రమే వహించాలి'

స్టేట్స్ కౌన్సిల్ బడ్జెట్ చర్చలో సభ్యుల సూచనలు

[illegible]

పార్లమెంట్ ఎగువసభనుంచి కమ్యూనిస్టు సభ్యుల వాకౌట్

కమ్యూనిస్టునివాసంవద్దవున్న పోలీసుపహరాను తొలగించనందుకు అసమ్మతి ప్రదర్శనం

న్యూఢిల్లీ, మార్చి 4: కొంతమంది కమ్యూనిస్టు సభ్యులు నివసిస్తున్న బంగళాలలో ఒకదానినుండి పోలీసు కావలా తొలగించడానికి ప్రభుత్వంవారు నిరాకరించినందుకు అసమ్మతి సూచకంగా స్టేట్స్ కౌన్సిలుకమ్యూనిస్టు సభ్యులు నేడు సభనుండి 'వాకౌట్' చేశారు.

ఈ బంగళానుంచి కమ్యూనిస్టు సభ్యులను నేటిమధ్యాహ్నం వెళ్లగొట్టడంజరిగింది.

ఈ సందర్భమున రైల్వేమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిగారు సభలో ఈ క్రిందివిధంగా చెప్పారు: "స్పీకరు ఉత్తరువుల ననుసరించి సభ్యులను బంగళానుంచివెడలగొట్టడమైంది. స్పీకరు ఉత్తరువుచేస్తేనే పోలీసులను ఉపసంహరించడానికి వీలవుతుంది. [illegible] కోర్టును సున్నించి స్పీకరు పెసిలగొట్టే ఉత్తరువును అవుచేశారు. తరువాత, స్పీకరు సంగతి సందర్భాలన్నిటిని విచారించి తన ఈ ఉత్తరువును ఉపసంహరించుకున్నారు. బసతుల కమిటీ ఏకగ్రీవంగా చేసిన నిర్ణయాన్ని మార్చాల్సిన కారణం కనబడదని అభిప్రాయపడ్డారు. తరువాతైనా గుమాస్తాలు యింటిని ఖాళీ చేయలేదు. ఎస్టేట్ ఆఫీసు అధికారులు అనేకసార్లువెళ్ళి కోరినా వారు కదలేదు. కనుక న్యాయశాస్త్రరీత్యా వారిని వెడలగొట్టడంకంటే గత్యంతరం లేకపోయింది. నేటిమధ్యాహ్నం వారు ఇంటికివెళ్లి ఈ చర్య తీసుకున్నారు."

ప్రజాసభలో ప్రస్తావన

ఈ విషయాన్ని గూర్చి కమ్యూనిస్టు వర్గ అక్టింగ్ నాయకుడైన ప్రొ॥ హీరేన్ ముఖర్జీ ప్రజాసభలో ప్రస్తావించేయ ప్రయత్నించారు. 'పార్లమెంటు సభ్యులు చక్కగా నిర్వర్తించడానికి పుస్తకాలు పత్రాలు అవసరమవటంవల్ల ఆయింటిలో పుస్తకాలను, పత్రా [illegible]

టెండరు నోటీసు

[illegible]

ప్రకటన

[illegible]

వేలం నోటీసు

నర్సరావుపేట డి॥ మున్సిఫ్ కోర్టు
O. S. 280/51 E. P. 508/52

[illegible]

Printed & Published by ... at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, Madras.